SANGEETA

KANAKATARA

ADOPTATION OF LALGOHAR

IN FIVE ACTS

BY

D. SITHA RAMA RAO

Published by

MADETY SANYASAYYA,

Book-seller,

RAJAHMUNDRY


r I i d ion 1 000 cop es

:ape & Co , by K Subbarayudu Bros

COCANADA

 1922 Price As 12.

ఆంధ్రాబుక్కుడిపో, రాజమండ్రి.



కాశీమజిలీలు కథలు.

మొదటి వాల్యూము		1-12-0
రెండవ	"	1-8 0
మూడవ	"	1 12-0
నాల్గవ	"	1-12-0
అయిదవ	"	1-8-0
ఆరవ	"	1-12 0
ఏడవ	"	1 12 0
ఎనిమిది	"	1-12-0

నవలలు.

సౌందర్యతిలక	చి॥ లు॥ న॥	1-0-0
సుధాశరచ్చంద్రము	"	1-0-0
కర్పూరమంజరి	"	1 0-0
గణపతి 1 వ భాగం	డిట్టో	0 12 0
డిట్టో 2 వ భాగం	డిట్టో	0 12 0
అహల్యాబాయి	డిట్టో	0 12 0
హేమలత	"	0-12-0
రాజరత్నము	చి॥ లు॥ న॥	0-12-0
సిద్ధార్థచరిత్ర	"	0-12-0
రామచంద్రవిజయం	డిట్టో	0 10 0
రామకృష్ణపరమహంస	"	1-0-0
భారతకథామంజరి	డిట్టో	0 8 0
కృష్ణవేణి	డిట్టో	0 6 0
[illegible]		1-0-0
పురంజయ		1-2-0
ఆత్మసామ్రాజ్యము		1-4-0
పెద్దాపురసంస్థానచరిత్ర		0 10 0
లలితకుమారి	డిట్టో	0 10 0
సాక్షి	డిట్టో	2 4 0
నానకుచరిత్ర	డిట్టో	0 12 0
[illegible]చరిత్రము	డిట్టో	0 4 0

హరికథలు.

గయోపాఖ్యానము		0	8	0
రుక్మాంగదచరిత్ర		0	6	0
కుశలవవిజయము		0	8	0
నలచరిత్ర		0	8	0
సీతాకల్యాణము		0	6	0
ద్రౌపదీమానసంరక్షణ		0	8	0
హరికథాయితిహాసము 1 వ భాగం		0	6	0
2 వ భాగం		0	4	0
సూరదాసుచరిత్ర		0	4	0
ప్రియంవదచరిత్ర		0	6	0
హరిశ్చంద్ర		0	8	0
దయాకరవిజయము		0	6	0
కృష్ణానందదాయిని		0	6	0
రామదాసుచరిత్ర		0	4	0
జయప్రదచరిత్ర		0	8	0
పురంధరదాసుచరిత్ర		0	8	0
కుచేలోపాఖ్యానం		0	6	0
కబీరుదాసుచరిత్ర	[illegible]	1	0	0
సీతాకల్యాణము	డిట్టో	1	4	0
నలోపాఖ్యానం	కో॥ [illegible]	0	6	0
ప్రహ్లాదచరిత్ర		0	4	0
సారంగధరచరిత్ర		0	8	0
కుచేలోపాఖ్యానం		0	8	0
[illegible]దాసునికీర్తనలు		0	8	0
క్రీస్తుచరిత్ర		0	[illegible]	0
సాకేతరామాయణం		1	8	0
లక్ష్మణుడువచనం		0	8	0



వలయువారిట్లు వ్రాయుడు:— మాదేటి సన్యాసయ్య,
ఆంధ్రాబుక్కుడిపో, రాజమండ్రి.

—| ఈనాటకమునందువచ్చు పాత్రములు. |—

పురుషులు.

చిత్రసేనుడు—పాండ్యదేశపురాజు

విశారదదాసు—మంత్రి

దుష్టబుద్ధి—చిత్రసేనుని తమ్ముఁడు

కనకవర్మ—చిత్రసేనుని కుమారుఁడు

ధనపాలుఁడు వైశ్యుఁడు
పౌరులు
} దుష్టబుద్ధి దుష్కార్యములను రాజుతోఁ జెప్పుకొనుటకు వచ్చినవారు.

భీషణుఁడు
శూరుఁడు
} కనకవర్మను, తారను దుష్టబుద్ధి యనుజ్ఞపై నడవికిఁ జంపుటకు దోడ్కొనిపోయినవారు.

పల్లినాయకుఁడు—చారుమతిని సముద్రమునుండి తీసినవాఁడు

రాముఁడు
భీముఁడు
} అడవిలోనున్న తార నెత్తుకుపోయిన చోరులు

సుమతి—పులివాతఁబడనున్న చారుమతి దప్పించినవాఁడు

జయసేనుఁడు—కాళికి బలియివ్వఁబడఁబోవు తారను రక్షించినవాఁడు.

స్త్రీలు.

చారుమతి—చిత్రసేనుని భార్య

తార— ,, కూతురు

ఎల్లి—(పల్లివాని భార్య)

కమల
సుందరి
} సుమతి భార్యలు



సంగీత [illegible].

ప్రథమభాగము.

(1) [illegible]

కళ్యాణిరాగము ఆదితాళము.

ప॥ శ్రీవినాయక [illegible] సమాజ
[illegible] నమో॥ [illegible]

అ॥ [illegible] పు। [illegible]
[illegible] శ్రీవి
[illegible] నాటి [illegible]
దలచి నీసత్కృపజూప [illegible]॥ శ్రీవి।

[illegible]

[[illegible]:—[illegible]—[illegible] యగు [illegible].]

(2) బెహాగురాగము ఏకతాళము.

ఈసంసారార్ణవ । నేనెట్లు దాటుదరా॥ ఈస॥
[illegible] సాంత [illegible] బ్రతుకగనోపిని
యేసంగతి దలపోసినగ కనువిపరీతముగ [illegible] దోచినదిక
ఛీ సంసారము । ఛీఛీ భోగము । ఛీఛీ భాగ్యము.

చిత్రి.—(విశారదునిఁ జూచి) మంత్రీ! విశారదా! ఎప్పుడు చూచినను మదికి నేదో యొకచింత కలుగుచునే యుండునుగదా!

తే. గీ. ఎట్టి పుణ్యంబులో చేసి ♦ యొసఁగునట్టి
పుణ్యమూర్తికేగాని నా ♦ బోటివాని
కెట్లు సమకూఱు సంతోష ♦ మెల్లవేళ
లందు; నిర్భాగ్యుఁడను నాచు ♦ నలరుకతన.

విశా.—రాజేంద్రా! సిరిపల్లు వచించుటకుఁ గారణము నేనెఱుం గఁజాలక యున్నాను.

చిత్రి.—ఏమెఱుంగగని దేమున్నది?

ఉ. అన్నయగటుచు నాపగున ♦ నంచితభక్తినిబూనడాయె; వి
ద్యాన్వితుఁడైన యార్యులుక్ర ♦ వటి వచియించెదువ్వాట లెంచఁ
యున్నతిఁజూచి కోటుఁ; పురి ♦ యున్నజనంబుల వేచుచుండె; వా
నెన్నఁడు బుద్ధిఁ దెచ్చుకొను ♦ నేరియుఁ దోచదు తమ్ముఁడక్కటా
పెక్కు రీతుల నాతని కనేకనీతులు నక్కాణించితిని. దుష్టబుద్ధియె నాముదు స్వీకము జేసకొనుచున్నాఁడు. వాఁడెట్టి కూరిరకార్యం బొనర్చుచున్నను; నేకగర్భజనితుం డగుటఁ జేసి నాకు వానియందు ప్రేమ్మను పోవకయున్నది. పోఁనిమ్ము. ఇట్లుండగమన్నచో నందులకే గూడ చిత్తంబు సమ్మతింపదయ్యెను. దుష్పథంబున వర్తించుచు వానిని సద్పథంబున నెట్లు బెట్టఁగలనో యూహింపఁజాలక యున్నా

విశా.—దేనా? ఆతఁడేక్రమముగా సుజనుండగుననితలంచెదఁ

చిత్రి.—సుతా! అది యొక్కడిమాట.

తే. గీ. పుత్రులొక్కబుట్టు బుద్ధులు ♦ పుడమియందుఁ
బుడకలనెకాని పోవంచు ♦ బుధులు పల్కు
వాక్యమాలింపవే? నీవు ♦ వరసఖుండ
కుమతి, సుమతియగునె పట్టి ♦ కోర్కెగాని.

తమ్ముఁ విషయమై యట్టి భ్రమ సంకల్పనలనఁ బ్రయోజనము లేదు.

[తెరలో కోలాహలము.]

విశా—(సేవకుఁ జూచి) సేవకా! ఆకలకల మేమియో విచారించి రమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) దేవా! పురజనులు కొందఱు తమ దర్శనార్థము వచ్చియున్నారు.

చిత్ర—మంత్రీ! వీ రేలకు వచ్చియుందురో కదా! (ఆలోచించి) తమ్ముని సౌఖ్యవృత్తాంతములఁ జెప్పుకొనుటకే వచ్చియుందురని తలంచెదను. (సేవకుఁ జూచి) సేవకా! వారిని లో పలకు రానిమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి వెంటనే పౌరులతోఁ బ్రవేశించును.)

(3) పౌరులందరు కలసి పాడెడు పాట.

బేహాగురాగము ఏకతాళము.

ప॥ దండాలండో బాబయ్యా మీపాదాలకు దండాలండో ॥

అ॥ ప॥ దండాలండో బాబయ్యా మీపాదాలకు దండాలండో ॥ దం॥

గుండగుండు మీదుష్టబుద్ధి మముదుఃఖపెట్టి బాధింపుచును

మెండుగను గుండగములు! మేదినిజనులకు నల్పుచునుండెను॥

గండము గండెను యీపురమందునగనగా యిక మేముండిచచో

జెండడె మాకంతముల! యెందుకు మాకీయమదండన

చాల్॥ దం॥

ప్రథమ పౌరుఁడు—(రాజుంజూచి) మహాప్రభూ!

సీ. కడుపులోపల సిరు ♦ కదలకుండంగ ని

న్నాళ్ళు నిదగు పాల ♦ నంబునందు

నాలుబిడ్డలతోడ ♦ నతిసౌఖ్య మందుచు
నున్నవారముకాని ♦ యున్నచోడ
నేటికేమందు; మా ♦ పాటు లెవ్వారుగాం
చి కరుణఁదాల్చి ర ♦ క్షింపఁదలచు
నిఁక నొకదినమైన ♦ నేముండఁగాఁ జాల
మీపురంబున మీరు ♦ మీరాయనుజుఁడు

తే. గీ. హాయిఁగగనుచుఁ బ్రజలులేని ♦ యవనీతలము
నేలుకొనుచుండు డింక యే ♦ మే మేగువార
మాలుబిడ్డలతోడను ♦ గాన్పించుగా
నెలవొసంగుము పోగుము ♦ శఘ్రిగతిని.

ద్వి-పౌ—

మ. ధరణీనాయక, మేముబొంబి కనుబా ♦ ధల జెందు, మొక్కింత నీ
కరుణాదృష్టిని జూడకున్నఁ బురివే ♦ గంబాసి, యెందేనియున్
సరగన్ జేరి సుఖింపఁగాఁగలము సం ♦ సర్తు మమేపారఁగా
నరయన్ రెండు తెలుంగులందు భవదీ ♦ యాభీష్టమెట్లున్నదో.

ధన—ఇంకను రాజుగారియభీష్ట మెట్లున్నదో యని యడుగు చుంటివా. వారియభిప్రాయ మెట్లుండును? వారి తమ్ముడుగారిని వారు ఖండించెదరా యేమి?

చిత్రి—(పౌరులనుజూచి) పౌరులారా! ఏమేమీ! మీరు మా తమ్ముడగు దుష్టబుద్ధిచేత వెతలబాల్పఁబడి వచ్చితిరా? అన్నా! ఎంతకష్టము?

[దుష్టబుద్ధి ప్రవేశించి చాటుగానుండును.]

దుష్ట—(తనలో) మీరు నావిషయమై యుగ్రజునితోఁ జెప్పుటకు వచ్చినారు కాఁబోలు. ఏమని చెప్పెదరో విందునుగాక.

చిత్ర—పౌరులారా! ఆదుష్టబుద్ధి మిమ్ముల నేతెఱంగున బాధల బెట్టుచున్నాఁడో యెఱుంగివచ్చినా?

ధన—రాజేంద్రా! "సిగ్గు వదలినవానికి భయముండ"దట. చల్లకువచ్చి ముంతదాచినందువలనఁ బ్రయోజనం బేమియున్నది? (తక్కినవారిం జూచి) మీకష్టములు రాజుగారితోఁ మొఱ్ఱవెట్టుకొనుఁడు. వారికంటె మనకు దిక్కెవ్వరు. సరిటో! మన కడుపులోనున్న మంటచేత యూరును విడిచి వెళ్ళిపోఁగలమని చెప్పఁగలము గాని, మన మట్లు సేయనూలేము. రాజుగారు మనలను వదలనూలేరు.

ప్ర-పౌ—(రాజుం జూచి) దేవా! మీసోదరుఁడగు దుష్టబుద్ధినిగూర్చి యిదిచేసె, నదిచేయలేదని చెప్పుటకు వలనుపడదు.

తే. గీ. వలయునంతటి భాగ్యంబు ♦ గలిగియున్న
ననుభవింతురుగాని మా ♦ యట్టి బీద
జనుల నేపట న్యాయంబె ♦ శ్రీమంతులకు
వలదె మాబాధఁ బాపఁగఁ ♦ బార్థివేంద్ర.

ద్వి పౌ—

మ. సురసేవించి, యనేకదుష్టచరితుల్ ♦ చుట్టం దనుగొల్చిరా
దిరుగున్ దుర్విధుల; గాంచనాబ్జయుఁ దాకె ♦ తిట్టున్ బ్రజౌఘంబునున్
బరకాంతామణి కంటబడ్డఁ గరుణన్ ♦ వర్జించి వెంటాడు; నీ
కరణిన్ వర్తిలు దుష్టబుద్ధిగుణముల్ ♦ క్ష్మాపాలచూడామణీ.

ప్ర-పౌ—

తే. గీ. మొన్న సాయంతనమున మా ♦ కన్నెపొరుగు
వారి గృహమునకునరిగి ♦ వచ్చుచుండ
భయముబూనక దానిపైఁ ♦ బడఁగనెంచె
గటగటా! యేమి తెల్పుదు ♦ క్ష్మాతలేంద్ర.

చిత్ర—హరి! హరీ! ఎంతమాట!

ధన—మహారాజా! నేనును మాపూర్వులముగూడ యీపురంబునందే పెక్కేండ్లనుండి వసింపుచుంటిమి. ఎన్నఁడును మేమిట్టికష్టంబుల నెఱుఁగము. మహాప్రభూ! నేను వయస్సు మీఱినవాఁడను. నాప్రథమ భార్య గతియింపగా మిగులద్రవ్యము వెచ్చించి యొకచిన్నదానిని వివాహము జేసుకొన్నాను. ఎవరికంటనైన నది పడినచో వారికండ్లు కుట్టునని యెంచి యింటినుండి యివతలకు రాకుండఁ జేయుచుంటిని. కాని, యెప్పుడయిన నేబంధువుల గృహంబులకైనఁ బోవుటతప్పఁ దయ్యెనుగదా. దేవా! మీరు పాలింపుకర్తలని సిగ్గువిడచి చెప్పుచున్నాను. మీసోదరుఁడగు దుష్టబుద్ధి యీమె నెప్పుడుచూచెనోగాని యొకదినంబున సంధ్యాసమయంబున, మాయింటికి నలుగురుత్రాగుబోతులతో వచ్చి 'యేవియో నగలుకావలెనని చెప్పి కొన్నివస్తువులనుదీయించి, నన్నుజూచి.

కం. " కుఱువను గిట్టను గలిగియు
బుడతల ముద్దాడుభాగ్య ♦ మునునోచవు; నీ
పడతిని నాకడకంపుము
కడువడి"యని పలికె నెట్టి ♦ క్రౌర్యగుణంబో.

అందులనాతనికి నేనెన్నో బుద్ధులఁ గఱపితినిగాని యాతండు నన్నుఁ గాంచి "ముసలివాఁడవు. నీకీ జగన్మోహన విగ్రహమగు భార్య యెందులకు? నాతోఁ గాపురముసేయుటకుఁ బంపుము. కొలదిదినంబులలో నేను రాజునగుదును. అప్పుడీయువతి పట్టమహిషి యగునని నుడువుచున్న యవసరంబున నాకస్మికముగా నాభార్య నన్ను భోజనమునకు లెమ్మని చెప్పుటకచ్చటికి వచ్చెను ఇతనితోఁ గూడియున్న త్రాగుబోతులకతఁడేమి సైగఁజేసెనోగాని వారు నలువురును బలవంతమున నామెను బట్టుకొని, గొల్లుగొల్లున విలపించుచున్నను విడువక నేగిరి. ఈతఁడును బరువెత్తెను. ఎట్లో కొంతసేపటికి బ్రాణంబులతో నాభార్యతప్పించుకొనివచ్చినది. ఆమెకడనున్న వస్తువులన్నియు దోచుకొనిరి.

దుష్ట—(తనలో), ఓరీ! వైశ్యుఁడా! నీయిచ్ఛవచ్చినయట్లు చెప్పుము. నిన్నుఁ దుదముట్టించెదను.

చిత్రి—(పౌరులంజూచి)

తే. గీ. హరిహరీ! యెట్టికష్టంబు ♦ లందవలసెఁ
ధరణిజనులార మీరు, సో ♦ దరునికతన
తమ్ముఁడంచును నాదు చి ♦ త్తంబునందుఁ
బరమ కృపదాల్చినందుకుఁ ♦ బ్రతిఫలంబు.

చిత్రి—(పౌరులనుఁ జూచి) పౌరులారా!

(4) కన్నడరాగం - ఆదితాళము.

ప॥ పురజనులారా మీరరుగుడు.

అ॥ ప॥ వెరగుపడక నిక నిర్భయముగునై జరి యింపుడు జగతిఁ సంతోషమున॥ పుర॥

అరగ నాసహోదరుడని నామదిఁ కరుణించితునె వానిఁ శిక్షింపక॥ పుర॥

మ. అవనీనిర్జర పాదసేవకుఁడనై ♦ యశాంతి మన్యాయదు
ర్వ్యవసాయాదులు జేరకుండ నవనిఁ ♦ బాలింపుచుఁ; బౌరులఁ
సువివేకంబున నేలువాఁడె నృపుడై ♦ శోభిల్లు; గాకున్నచో
నవనీపాలక నామమాత్రుఁడెసుడీ ♦ యార్యుల్ విలోకింపగఁ.

తే. గీ. తమ్ముడంచుఁ దలపక చి ♦ త్తమ్మునందు
వానిదండించి మిముఁబ్రోతు ♦ భవ్యకరుణ
జింతఁబాసి గృహంబులఁ ♦ జేరుఁడింక
బౌరులార! సముచితో ♦ దారులార.

మీరింక సంతాపంబులఁ బాయుఁడు. నేను దుష్టబుద్ధినిఁ గారాగృహబద్ధునిఁగాఁ జేసెదను.

పౌరులు—(రాజుంజూచి) మమ్ముఁ రక్షించు భారమంతయు నీదైయున్నది ఇంక మేము పోయి వచ్చెదము.

చిత్రి—మాతృ! విశారదా! పౌరుల దీనాలాపములు వింటివి కదా. ఇంక నాకా దుష్టాత్ముండగు దుష్టబుద్ధియెడల నేనొక్కింతయు దయదలంపరాదు. వానిని కారాగృహవాసునిఁగాఁ జేసినఁగాని యీ యల్లరులడఁగవు.

విశా—దేవరవారి చిత్తమెట్లో యట్లే సేయవచ్చును.

చిత్రి—సఖీ. దీనింగూర్చి సావకాశంబుగనే యాలోచింతము రమ్ము. ప్రొద్దెక్కినది.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

రంగము:—చిత్రసేనుని యంతఃపురము.

[చిత్రసేనుఁడు శయ్యాతలంబున నిద్రించుచుండు]

[ప్రవేశము:—దుష్టబుద్ధి.]

దుష్ట—(తనలో) ఔరా! పురజనులవాక్యంబులాలించి, నాయగ్రజుఁడు నన్నుఁ గారాగారబద్ధునిఁగాఁ జేయఁదలంచెనుగా! ఏమీ! ఆతని సాహసము. అగ్రజుండగుటచే నీతఁడే రాజ్యాధిపతియై సమస్త సౌఖ్యంబుల ననుభవించుచు, నానావిధంబుల నేడేర్పక, నాకుఁ గావలసినంత ద్రవ్యంబొసంగక యతని కిచ్చ దృష్టింపఁ జూచుచున్నాఁడు. ఇంక నే నీతనియెడల సద్బుద్ధివహించి యుంటినేని యీతఁడు నన్నుఁ గష్టంబులపాలు జేయును. మఱియు,

తే. గీ. ఇతఁడు జీవించియున్నచో ♦ క్షితితలమున
నాకు స్వేచ్ఛావిహారము ♦ నకుచు భంగ
మొదవుచుండును గావున ♦ మదిని గరుణ
దలఁపక యితనిఁ జంపుట ♦ తగును నాకు.

అట్లొనర్చితినేని నేనే రాజును గాఁగలను. అప్పుడు నన్నెవ్వరు వారింపఁగలరు ? (ఇంచుక యూరకుండి ఆలోచించి) ఏమిదీ! ఏకగర్భజనితుండగు నాయన్నను వధింపఁ దలంచుచుంటినే. ఇయ్యది ధర్మమైనకార్యమా? దీనింజూచి లోకులు మెచ్చెదరా ? ఇట్టి మహాపాపకార్యం బాచరించుటంజేసి నాయాత్మ తిరుగ విముక్తినొందనటువంటి ఘోరనరకంబునఁ బడునుగదా. ఓ చిత్తమా ! నీవెంతకైనను దగినదానవు? ఒకసమయంబున నగ్రజునిఁ జంపఁ బ్రేరేచెదవు. ఒకసమయంబున మానుదువు. (ఖడ్గముఁ జూచి) ఖడ్గమా !

ఉ. సంగరరంగమందు ఘన ♦ శత్రుజనంబుల నెత్తుటర్చ న
భ్యంగనమాచరింపుచును ♦ భవ్యయశంబునుగాంచు మన్నసీ
వుంగృపఁ బూనకింతయును ♦ భూమిని; నగ్రజుగూల్పనిట్లు నా
కుంగను బోధ జేసెదవె ♦ కోవిదులెల్లరు దీని మెత్తురే.

ఆహా ! ఎట్టి క్రూరాత్మునకైనను ప్రాణివధఁ జేయుటకుఁ జేతులాడవుకదా !

సీ. జనకుండాయనునట్లు నన్ను నిశమ్ముగ ♦ సంప్రీతింగోఁగాంచె; స
జ్జనముల్ బోయెడిత్రోవఁ బొమ్మనెను; సు ♦ జ్ఞానంబునార్జించుమా
యనిబోధించె; దుష్టకృత్యములసే ♦ యంబోకుమంచెప్పుచుఁ
ననుదండించెను; వీనిఁజంప నకటా ♦ నాచేతులెట్లాఁడెడుఁ.

ఈతఁడు నాకేమి యపకారము చేసినాఁడు. నేనే క్రూరకార్యంబుల జేయుటఁజూచి దండింపఁబోచుట దోషమా. ఈతఁడు నన్ను శిక్షింపఁ దలంచినాఁడనునది సాకుఁగాఁ జేసికొని యీతనిని వధింపనా ? (ఆలోచించి కోపము దెచ్చుకొని) చంపకయున్నచో సకలభాగ్య భోగంబులును నాకెట్లలవడును. రాజ్యమునకై యన్నదమ్ములలో నొకరినొకరు వధింపఁ దలంచికొనుట వీరక్షత్రియ వంశాచారమేయై యున్నది. ఇప్పుడు నేనూరకుంటినేని నన్నీతఁడు చెఱయందునైచును. పౌరులెల్లరును

నన్నుఁజూచి పరిహసించుటకు మార్గము గలుగును. ఏమైనను సరే. పాపముగానిమ్ము. పుణ్యముగానిమ్ము. నే సీతనింజంపి సకలరాజ్యంబు ను వశముజేసికొని యిచ్ఛాలీలఁ బాలించెదను. (శయనింపుచున్న చిత్రసేనునిఁజూచి) ఇదిగో! ఈతఁడు సంపూర్ణ నిద్రావస్థనున్నాఁడు. ఈతని వధియించుట కిదియే మంచిసమయము. లోనికెవ్వరును బ్రవేశింప కుందునట్లు చూచుచుండమని నాయనుచరులను ద్వారముకడఁ గాపుంచితిని. ఇంక నాకేవిధమైన భయంబునులేదు. ఇంక నేనీరీతిని దీర్ఘాలోచనము సేయుచునుంటినేని యీతడు మేలుకాంచఁగలఁడు. అప్పుడు మోసమువాటిల్లును. (ఎదుటఁజూచి) మందిర పాలకుఁడగు జాఫరు ఖానుఁడుకాబోలు మేల్కొనుచున్నట్లున్నవాఁడు. (పరికించి) లేదు లేదు. ఇటునుంచి యటు నొత్తిగిలినాఁడు నేనింక శీఘ్రంబుగ నాకార్యము జేసికొనుట మంచిది.

సీ. కరుణారసమ! నన్నుఁ ♦ గరినాత్మఁ దనబోక
యరుగుమీ! పుణ్యజ ♦ నాళికడకు
శాంతమా! దయఁబూని ♦ సంగ్రామ విశ్రాంతు
లైన వారికడకు ♦ నరుగుమింక
సంతోషమా! నీవు ♦ త్సొంపు వధానంత
రమ్మున నన్నుఁజే ♦ రంగరమ్ము
శృంగారమా! నీవు ♦ శీఘ్రంబుగాఁ బొమ్ము
భవ్యమతులగు దం ♦ పతులఁజేర
తే. గీ. యగ్రజు వధింపనెంచితి ♦ నాత్మయందు
గాన నాయందు మీరలు ♦ గరుణఁబూని
యావహింపుడు నన్నును ♦ నద్భుతోగ్ర
రౌద్ర వీరభయానక ♦ రసములార.

(చిత్రసేనుని సమీపించి ఖడ్గమును జూచికొని) ఓ ఖడ్గరాజమా!

తే. గీ. నిన్నుఁ బరమగురునిగాఁగ ♦ నేస్థకాని
పగిది; ననుఁగన్న జనకుని ♦ భంగి; మదినిఁ
దలచి; హస్తంబునందె నీ ♦ దాల్చియుంటి
నగ్రజునిఁజంప వేగ సాయంబుగమ్ము.

(కత్తిచేఁ జిత్రసేనుని కంఠమును నఱుకుచున్నాఁడు)

(నిద్రపోవుచున్న జాఫరుఖానుఁడు లేచి యిటునటు జూచుచున్నాఁడు)

దుష్ట—అదుగో జాఫరుఖానుఁడు నిద్రలేచినాఁడు. నెమ్మదిగా నేనిచ్చటినుండి పోయెదను. (నిష్క్రమించును.)

జాఫర్—(వెళ్ళుచున్న దుష్టబుద్ధినిజూచి) కోన్ హైవో. మాకీ సెల్వా లేకుండా లోపల్కి వచ్చినార్. ఎవరదీ! పిలుస్తే మాటాడేదీ లేదూ. (లేచి చూచి) హాం. దుష్టబుద్ధి హ్యాంకు కైకూ ఆయే. వో బడా మాదర్చోద్. దాడ్ కర్తే క్యా. (ఇంచుకనడచి చచ్చిపడియున్న చిత్రసేనునిఁ జూచి) అరే! దుష్టబుద్ధి! బద్మాష్! దగుల్ బాజీ! కైసీ కాం కరేరేతూ! (అటునిటుజూచి, ఆరే! కామపాల్! క్యాకర్తేరే. ఇటరారా బాబూ! మస్కీ కొంఘాముగ్గింది. జల్దీ ఆరే! జల్దీ ఆరే! (అటునిటు పరుగెత్తును.)

[కామపాలుడు ప్రవేశించును]

కామ—ఏమిటోయీ! సాహేబూ! ఈగందరగోళము. పిచ్చివారివలెఁ బరుగెత్తుచున్నావేమి?

జాఫర్—గ్రిందర్ గోళం యేమిటీవోయి. అంతాఅయిపోయింది. మనమహారాజ్ మర్గయేరే బాబా!

కామ—మహారాజేమిటి! మర్గయాయగుట యేమిటి? వల్లకాటి భాష సరిగా చెప్పుదూ?

జాఫర్—మనసిత్తర్ సేన్ మహారాజ్కూ వుస్కాభాయీ తల్వార్సేగర్దన్ వుడాదియారే. అల్లా! ఈలోకంమే యెంతా యెంతవాళ్లు వుండాత్. నాఖీ నిండా దుఃఖంవస్తావుంది.

కామ—సంగతేమిటో తెలుపక యిట్లు గంద్రగోళము చేసెద వేమి?

జాఫర్—అరే! బుద్ధిలేనిమన్సి! నీకీ తెలీ సేదలేదురా? బాబూ మనరాజ్కూ ఆడితమ్ముడు దుష్టబుద్ధి కత్తితో.

కామ—చంపినాఁడా యేమి?


జాఫర్—టీక్ బాత్ బోలే. సచ్ కతల్ చేసినాడ్.

కామ—అయ్యయ్యో! ఎంతమాట! ఇంకమనగతి యేమి? ఈ సంగతి మంత్రిగారికిని రాణీగారికిని నెఱిఁగింపవలెను.

జాఫర్—అరే మాకు రాజుమొఖంసూడడాన్కీ మనస్సురాదు. మాకీ ఫందుకొనియున్నప్పుడు ఆ దుష్టబుద్ధి ముందిరంకీ వచ్చి అన్నకు పొడిసినాడ్. మాకీ జల్దీ తెలిసేలో వాడ్కీ పానాల్ తీసి పాతిపెట్టేతో నిండాశాగుండున్. ఖాని! తప్పిపోయింది. పాఱిపోయినాడ్. కార్యం మించిపోయిందిరా, మన్కీ అల్లా యిట్టరాశాడు.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.





సంగీత కనకతార.

ద్వితీయాంకము.

రంగము:— చారుమతి గృహాంతఃపురము.

[చారుమతిని దండించుకొనివచ్చుచు దుష్టబుద్ధి ప్రవేశించును.]

(5) పాట.

చారుమతి—ఓరీ క్రూర మహాఘోరకృత్య సోదర హత్యగావించి
యీరీతిని దుఃఖపెట్టనికేమిదుర్బుద్ధిరా॥ ఓరీ॥

దుష్ట—నారీశిరోమణి చారుమతీ రమ్ము మారాడబోకు మరుబారి
కోర్వను.

చారు—హరహరా! నియన్న భార్యనురా అరయగానీకు నేవదినెనురా.

దుష్ట—మరువుము మనపూర్వవరుస మీరితిరిగాను మానినినిన్ గలసి
తీరెదను నమ్ము॥

చారు—(పరుగెత్తుచు) హా! ఎంతకష్టమెంతకష్టము. (భర్తను
ద్దేశించి)

మ. తనయున్, బుత్రినినన్నునువ్ విడిచి ని♦ ర్దాక్షిణ్యతన్ బూనిహా!
చనినావే ! సురలోకసౌఖ్యములకై ♦ ఖండాలుడీ దుష్టబు
ద్ధిని వారించి, మదీయమానమిపుడ ♦ క్షిన్ గాచుపుణ్యాత్మకుల్
గనరారైరిని జేశ ! నన్ను గృపతో ♦ గాసంగ నేతెంచుమా.

దుష్ట—గతించిన ప్రాణేశ్వరుని గూర్చి విచారించినచో నాతఁడు మరల నరుదెంచునా? చచ్చినవానికై పలవించినచో నేమి ప్రయోజనము?

మ. తరుణీ! నీపతిఁ గూల్చినాఁడ; నిఁక జి ♦ త్తంబందు శోకించినన్
మరలన్ వచ్చునె; దిక్కు లేరెవరు ని ♦ న్గాపాడ; నిప్పట్ల, నీ
ధరణీ కాంత వరించెనన్ బతిగ; సం ♦ తాపంబునుం బాసి; సు
స్థిరమోదంబునఁ జెట్టఁబట్టుమునన్నున్ ♦ శీతాంశుబింబాననా.

నేను తప్ప నీకెవ్వరును దిక్కులేరు. నన్నుఁ బొందినచో సర్వవిధంబులను సౌఖ్యమందెదవు. ఇందులకు నీవు డెందంబున సందియంబందకుము.

చారు—పాపము శమించుఁగాక! శమించుఁగాక! అవివేకత చేత నిట్లు పలికితివి. అర్ధరాత్రియందు నీయగ్రజుండు నిద్రావస్థనున్న సమయంబున మందిరంబున బ్రవేశించి వధించిన మహాపాపము చాలక నన్నుఁ గూడ దలంపుచుంటివా? ఇట్లు పలుకుటకు నీకు నోరెట్లువచ్చినది?

చ॥ జనకునితోడ కుల్యుఁడను ♦ జన్మనికంఠము దుంచి వైచి, యా
తని సతినైన నన్నుఁ గను ♦ దారుణవాక్యము లాడుచుంటివే
జనపసమాననాయుఁగద ♦ చక్కఁగ నీమది నెంచిచూసి స
జ్జన ములుబోవుమార్గమున ♦ సమ్మతి నేగుము పుణ్యమబ్బెడున్.

అగ్రజునిభార్య తల్లితో సమానము. భర్తమరణంబునకు నాచిత్తమంతయు సంతాపమయంబై యున్నది. దానికిఁదోడు నీవిట్టి క్రూరవాక్యములచే నన్ను మఱియుంత కష్టపెట్టెదవేల? ఇయ్యది నీకు ధర్మము గాదు.

దుష్ట—ఓరమణీశిరోమణీ! ఈనీతుల కేమి? ఈకలికాలంబున నియ్యవి పాటించువారెవరు! నేను నీయెడలఁ గాఠిన్యమువహించి పలుకుచుంటినని తలంపకుము. ఇయ్యది ప్రార్థనాపూర్వకమని తలంపుము.

చ॥ తొలకరిమించు తీగగతి ♦ దోపఁ దళుక్కనినీవు ముంగలన్
నిలువగ; గుండెఝల్లుమనె ♦ నీదగురూపవిలాస సంపదల్

కలికిరో కాంచినంతటనె ♦ కాముఁడు దర్పముజేర్చి నన్నునుర్
నిలువఁగనీయకుండెఁ; రమ ♦ ణీమణి ! సత్కృప నాదరింపవే.

చారుమతీ ! నేను పరుఁడనుగాను. నాయెడల నిట్టి నిర్దాక్షిణ్యము వహించుట నీకు ధర్మముగాదు.

చారు — ఓయీ ! సమస్తవిషయములును దెలిసిన నీవిట్లు పలుకుచుండుటకుఁ గారణము నాకూహింపఁజాలక యున్నాను. నీయెడల నాకించుకయు ద్రోహము జేసియెఱుంగఁడు నిన్నే ప్రాణమును గన్నకుమారుని చందంబున నరసినాఁడు. దుష్టపథానువర్తివగు నిన్ను సత్పథంబునఁ జరింపుమని బోధఁజేసెను గాని మహాపకృతియును సేయలేదు. అట్టి పితృసమానుండగు సోదరునవధించి, తల్లితోఁ దుల్యురాలనై, నమస్కరింపఁ బడఁదగినదాననై, వదినెనగు నన్నుఁగూడ గమకించెదవేల ?

ఉ॥ నిందను గొంగుగట్టుకొని ♦ నీవిటులిట్లు బరిత్యజింపుమిన్
గొందలపాటుఁ బొందికయుఁ ♦ గొంకుదనంబున నన్నుఁ గోరుదే
మందమతీ ! బుధాగ్రణులు ♦ మానసనీయులఁ గనిజూచి ని
న్నుం దలయెత్తనిచ్చెదరె ? ♦ యోపుకొలందిఁ జెప్పుల గొట్టరే.

మఱిదీ ! "కామకస్య కుతో లజ్జా" యనెడు నుడువు సత్యము జేసితివి కదా. చాలుఁజాలు. నీకు మంచిబుద్ధి దైవంబు ప్రసాదించుఁగాక !

దుష్ట — అన్నులమిన్నా ! ఈమాటలతో నేమి ప్రయోజనమున్నది. ?

సీ॥ నిన్నమొన్నటిదాక ♦ నీభర్త భుజపీఠి
దనరారియున్నట్టి ♦ ధరణికన్య
నాబాహుదండమ్ము ♦ ననునిల్చె; నిం
క నాయానతి ♦ నిఖిలజనులు
దలలఁదాల్చి నడచె ♦ దరుభక్తిజూపుచు;
సకలసామంత రా ♦ జన్యబృంద

మరిగాపు ప్రియుం గా ♦ రతివనో నిజముగా
నల్లద మదిం గూరవ ♦ నింతి యేని

తే. గీ. యుప్పతోయము వేం భావించు ♦ వనవిశాలము
దానిరిపులను భయమునకే ♦ సంచరించుచు
నర్గ మగనాడ నేవేం ♦ యాత్రయగును
సందియంబును బొందుం ♦ సుందరవదన.

నాయనా! నీవే నిజంబుగాఁ జూచెదో యుష్ట నేఁడుగూడ నిన్నుఁ జూచెదను దెలుపుము.

నాథ—ప్రియా! నవతి! ఇట్టివాయరు బలికెదవు సినాలుక వేయిచీలికలు గాకుండునె యింకా. పరాంగనల గవయనెంచుట మహాపాపంబు నీకు నోవగ భావ్యము.

శా. తేనెపైనులు నిడుబుద్ధి మెలుపవే ♦ తీరు మనకే యింపురికే
వారిం జేరవా ధర్మమార్గనిరతిన్ ♦ వాంఛింపవే; కానిచో
రారాజులే నిను నవ్వి నిందలు నేన ♦ ర్చిక సద్భుచిత్తుండవై
యూహించినను సాహసింగాందమాయనే ♦ హింసో! సులభ్యానకా.

ఓయీ సీరా మాటిడి నవతితలంచి శాంతంబుబూని నేవచించుచు వాక్యంబుల నాలించి సాంబులు దాసును లోపమును నోదరవధ చేఁగలిగిన పాపము జాలగునా. ఎన్ని వేల జన్మంబులు పొందిన నది విడువదు. సాధ్వీమణుల యొకట నిమాయలుడు వర్ణములను బలికెదరు.

నాథ—తరుణి!

తే. గీ. ఎట్టిమాయలఁ బన్నిన ♦ నేమిలాభ
మెన్ని తంత్రము లొసఁగిన ♦ నేమిఫలము
తరుణి నినుఁగూడి సౌఖ్యమం ♦ దంగ లేని
జన్మ నిష్ప్రయోజనము గాదె ♦ ధాత్రితలమున.

చ. పలుకులు వేయునేల విను ♦ వైదలిసీపయి మోహమూనుటన్
దెలిపితి మోహమూపఁగను ♦ నేనకయుంటిని; మన్మథుండు పూ
వులశరముల్ మహోగ్రతను ♦ బొంచి ప్రయోగము సేయుచుం దౌశిక
గలియుము నన్ను వేఁచుగతిఁ ♦ గావక పూర్ణసుధాకరాననా.

మ. ధరణీభారము నేవహించితిని దో ♦ ర్దర్పంబు దీపింపఁగాఁ
బరిపాలించెద నెల్లవైరులు భయ ♦ భ్రాంతాత్ములౌనట్లు ;నన్
గరుణాదృష్టిని జూచుమాయనుచుఁ గ ♦ గాంక్షింపుచున్నాఁడనో
యరవిందానన గౌరవింపుము మనో ♦ జ్ఞాసేకసంక్రీడలన్.

(6) పాట.

కట్టాకటినాత్మ గణియింపవె ధర్మాధర్మములన్ ॥ కట్టా॥
ఎట్టి ఘోరకృత్యములైనన్ । సల్ప నోడిగట్టితివె
తుట్టతుదకు అదిచాలక ని । గ్రష్టబుద్ధినాపయిజూపన్ ॥ కట్టా॥
మెట్టల్లో పతివధ్యకై మదిచింతిలు వారి చేత కత్తిన్
బట్టివచ్చి యిటులనగని బల్కవచ్చునా తగునా॥ కట్టా॥

చారు—ఛీ! దుష్టచరిత్రుఁడా! ఎంత చెప్పినను నీకు బుద్ధిలేకున్నది. సోదరుని హింసించి, తద్భార్య నపహరింపఁ దలంచిన ద్రోహివగు నిన్ను భగవంతుండింకను భూమిపైఁ బ్రకాశఁ జేసినందులకుఁ జింతింపుచున్నాను. నే నెంత చెప్పినను నీబుద్ధిని మార్చుకొనకుంటివి. స్వకాంతపై నీచిత్తము జేర్చియున్నచో నీవీదూషణంబునకుఁ బాత్రుండవగుదువా! నానాథుండు గతించెనుగదా యని నిర్భయుండవై యంతఃపురంబుఁ బ్రవేశించి యిట్టి కాఱుకూతలఁ గూయుచుంటివా? నాకెవ్వరును దిక్కులేరని తలంపుచుంటివా. నీపాపంబంతయుఁ బరమేశ్వరుండు వీక్షింపుచుండుటలేదా? నావివఱుసలులేక యిట్లఁగోరుటకు నీచిత్తమెట్లు సమ్మతించినది? పరాంగనారతి మాచరింపఁదలంచి రావణుఁడు—కీచకుఁడు మొదలగువా రేమైరో వినియుండ లేదా?

దుష్ట—సీమంతినీవతంసమా! పురాణగాథలన్నియుఁ దవ్రివద వేల? అవియన్నియుఁ గన్నులతోఁ జూచినవారెవరు?

చారు—ఛీ! దురాత్మా! (పండ్లు కొఱుకుచున్నది)

దుష్ట—

మ. ననువీక్షించిన మోముదిప్పుటమరి ♦ న్నామాటనాలించినన్
గనుబొమ్మల్ ముడివేసి కన్నులమహో ♦ గ్రంబైనదృక్కైనన్
గిరుకన్ జూచుచుఁబల్లు నొక్కుచుమదిన్ ♦ పెక్షింపగానేల; యు
ల్కనుపీడంగదె, చేతనైనయెడలన్ ♦ గంజాస్త్రువారింపవే.

(సమీపించుచున్నాఁడు)

చారు—దూరముగానుండుము. వినాశకాలంబునకు విపరీతబుద్ధులుపుట్టుచుండును. సంతానవతినై, నీయగ్రజునకు భార్యనై, నీకు మాతృసమాననగు నన్ను గవయుటకు సాహసింపుచుంటివా? నీబుద్ధి కాలిపోను.

దుష్ట—ప్రేయసీ! నీదూషణవాక్యంబు లన్నియు నాకుభూషణంబులుసుమీ. కోపించిన యువతులే తుదకుఁ గృపజూపుదురు. (సమీపించి) సఖీ! అలుకమాని నీకృపావర్షధారఁ బఱపుము. సంశయింపకు. ఒకవేళ నే నీరహస్యమువెల్లడిఁ జేయుదునేమోయని శంకింపవలదు. నే నెప్పుడును నట్లు చేయువాఁడనుగాను. రమ్ము. నాకోరిక దీర్పుము. (మీదికిఁ బోవుచున్నాఁడు)

చారు—(కోపముతో)

మానిని.

ఎందులకీసతి నిందనుబొందఁగ ♦ నీకిఁక నన్నునుఁ గోరెదురా
పంద! పరాంగన లందఱుఁ దల్లుల ♦ భంగిని గాంచవలెం గదరా
మొందఱుజచ్చిరి నీవలెఁగోరుచు ♦ నింతుల; భామినినోతులువా
డెందమునన్ దలపోయకొకింత క ♦ డిందినన్ గవయన్ దలఁతే

ఛీ! ఛీ! దూరముగనుండుము. దగ్గఱకురాకుము, ఇష్టములేనివారిని గూడుట యేనలుమొగంబుల వేల్పునకైనను తరముగాదు.

(7) పాట.

ప॥ చారుమతీ నీనీతులు గీతులు చాలించి చరించుము॥ చారు॥

అ॥ ప॥ క్రూరుండై నాయెడ మారుండు తీవ్రముగా తనబాణము విడుచుచున్.

సారెసారెకున్ । సరసమెఱుగకన్ । గాసిగించుచుండె భరింప జాలన్.

నారీదయారసా నాబాధన్ తొలగించుము నీకగుపుణ్యంబు॥

దుష్ట—అలివేణీమణీ! నేనింతవరకును నీమనస్సు కఱుగునే మోయని శాంతముగాఁ బల్కుచుంటిని. మంచితనమూహించి యింత వరకునుఁ గాలహరణంబున కోర్చితిని. నీవు సంతోషపూర్వకంబుగా నాకోర్కె దీర్చినచో మంచిదే, లేనిచో—

గు. ధరణీరాజ్యము బోవనే; మఱియుఁ గాం ♦ తారత్నముల్ గూడ నీ
గురుపుత్రుల్ బంధులు సజ్జనంబులుగడున్ ♦ గోపింప నీ; పితృల్
బరిహాసంబొనరింపనీ; తుదకు ద్ర ♦ వ్యంబంతయున్ బోవనీ
తరుణీ రత్నమ నిన్నుఁగూడకిఁక నేఁ ♦ దాళంగలేనింతయున్.

బలవంతముగనైన నాకోరిక దీర్చుకొందుఁగాక, నాకు శ్రమకలుగఁ జేయకుండ నీవేసమ్మతించితివచో నుభయులకును శ్రేయస్కరంబుగ, సంతోషకరంబునైయుండును. ఇందులో నీయభీష్టంబేదియో సత్వరముగఁ జెప్పుము.

చారు—ఛీ! కులపాంసనా! తులువా? బలవంతముగ నన్నుఁ బట్టెదవా? నాదేహంబునఁ బ్రాణంబులున్నంతవరకును నీవట్టియకార్యము సేయజాలవు. ఒకవేళ బలవంతుండవై చేయుజూచినను దానివలనఁ బ్రయోజనములేదు. అయ్యది నాకుమరణంబుఁగూర్చునని తలంపుము.

(కోపముతో) ఛీ! దుష్టచరిత్రా! ఇంక నీతో సంభాషింపరాదు.

(వెళ్ళబోవును.)

దుష్ట—తరుణీ! నీవెచ్చటికి బోయెదవు? (పట్టుకొనబోవును.)

చారు—(తనలో) హా! భగవంతా! వాసుదేవా! నాకెట్టి గష్టంబులగూర్చితివి. నానాథునిఁ జంపి, యీదురాత్ముఁడు నన్నుఁ జేపట్టఁ దలఁపుచున్నాఁడు. నీవుతప్ప నాకుశరణం బెవ్వరును లేరు.

మ. ఆలదుశ్శాసనుఁడా సభాతలములో ♦ నాద్రౌపదీదేవికిన్
వలువల్ విప్పెడువేళఁ గృష్ణ! యనుచున్ ♦ బద్ధాక్షి ప్రార్థింపగా
విలసద్దివ్యకటాక్ష వీక్షణమునన్ ♦ శీఘ్రంబె మానంబునున్
నిలువంబెట్టితివీవు ముద్దుగుముఱన్ ♦ మెచ్చన్ యశోదాసుతా.

తండ్రీ! ఈదురాత్ముని బారినుండి నన్ను రక్షింపుము.

దుష్ట—వెఱ్ఱిదానా! ఇట్టు రక్షించువారును, రక్షింపఁబడు వారును నీకాలంబున లేరు. (ఇంచుక యూరకుండి తనలో) నే నెంత గాఁ గోరినను, భయపెట్టినను నాయభీష్టంబు దీర్చుట కీయబల సమ్మతింపకయున్నది. కానిమ్ము. (సేవకునిం బిలిచి) ఓరీ! సేవకా! నీవు శాలఘాతకులచెంత కరిగి కనకవర్మ తారల నిటకు దోడ్కొనిరమ్మని మదీయాజ్ఞగా దెలుపుము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును.)

చారు—(తనలో) కనకసేన తారలను నిటకురప్పించుచున్నాఁడు. వారిమెడల నీతఁడేమి క్రూరకార్యంబు గావించునోగదా! (భగవంతు నుద్దేశించి) హా! వాసుదేవా! నీవే దిక్కని నమ్మియున్నాను.

(8) పాట.

ప॥ శ్రీరమేశా యోచిద్విలాసా శేషాక్షీరసాగరా శయనా॥ శ్రీర॥
అ॥ ప॥ క్రూరుండు దుష్టబుద్ధి నాముందు ఘోరంబుగ పతిఁ జంపెన్।

దూరంబాలోచింపకనర్ । గోరెదు హా యేరితిర్ । యాత
రిర్ । బ్రోచెదవో

దేవా గోవర్ధన మాదరిగిరిధర దేవకీనందనా బ్రోవవే । శ్రీ
పతిర్ । యిపుడారితిఁ । గాపుమియార్ యాశ్రితుర్ । బాధ
నునర్ । తొలగించి రక్షింపుము॥

దుష్ట—రమణీ! ఇప్పటికైన [illegible] కొందువా.

చారు—పాపీ! [illegible] ము.

దుష్ట—అల్లనా! మీ [illegible] జూచి తీరెదను.

[కనకవల్లి, తారా ప్రవేశము.]

కనక—
తార— } (తల్లిని జూచి నమస్కరించుచున్నారు)

చారు—వత్సలారా! మిమ్ముల వీక్షించిన నాకు మిగుల శోకం
బుగలుగుచున్నది.

తే. గీ. వలయు కోర్కులదీర్చి జీ ♦ వములకంటె
నెక్కుడుగఁజూచు మీతండ్రి ♦ యేగినాడు
పృథ్విఁ బాసి శోకమునుగూర్చి; ♦ పితృవిహీను
లైన మిమ్ముల నేనెట్లు ♦ లరయఁగలనొ.

తండ్రిలేని బిడ్డలారా! మీయవసరము నేనేమని వగతును.

దుష్ట—(చారుమతినిఁ జూచి, తండ్రిలేని బిడ్డలను గూర్చి విషయమై)
నీవు చింతింపవలదు. సనాథునివలె నిన్నును, పేరసి నెట్లిరసి రక్షించెనో
యట్లె నేనుగూడ జేయఁగలవాఁడ నమ్ముము.

మ. తరుణాంభోజదళాయతాక్షివినుమా ♦ తథ్యంబు నాపల్కులర్
జిరకాలార్జిత రాజ్యవైభవ ధన ♦ శ్రీలెల్ల నీపుత్రిఁడే
పరిపాలింపఁగ నివెమాచెదవు; నా ♦ వాక్యంబుఁ బాటించి స
త్కరుణన్ నాదగుకోర్కెఁదీర్పఁ గదవే ♦ తన్వీశిరోరత్నమా.

చారు—(కోపముతో) ఔరా! తులువా! నీసాహసంబును మానవుగదా! నిన్ను కాష్ఠంబుపైఁబెట్టి దహించునంతవరకును గూడ నీబుద్ధి మానవట్లున్నావు.

దుష్ట—నివిప్పుడు నాకు సంపూర్ణంబుగ జిక్కియున్నావు. ఇంకనీవెందుల కరుగగలవు. (పట్టుకొనఁబోవును)

చారు—అంత సాహసంబు వలదు. కొన్నాళ్ళు బ్రతుకదలంచితివేని బుద్ధి మఱలించుకొనుము.

కనక—(దుష్టబుద్ధినిఁ జూచి) పినతండ్రీ!

తే. గీ. ఎవ్వరిని నెన్నఁడైనను ♦ నొవ్వనాఁడి
మెఱుఁగనట్టి మాయమ్మపై ♦ నింతకినుక
బూననేటికిఁ జెప్పుమీ ♦ పూర్ణకృపను
జింతఁ బోగొట్టుమీ ♦ మాకు స్వాంతమందు.

తార—బాబయ్యా! నీవు మాకుఁ దండ్రితో సమానుండవు. మాఅమ్మను కోపించెద వేల?

దుష్ట—(తనలో) చారుమతి నాకోర్కెఁదీర్చుటకంగీకరింపదు. అయినను బిడ్డలను జంపనుంకించినచో సమ్మతించునేమో చూచెదఁ గాక. అప్పటికిని సమ్మతింపనియెడల వీరిన్దఱిని జంపివేసెదఁగాక. కనకవర్మ తార లుండుట యెప్పుడైనా నాకపాయమే. (ప్రకాశము గా కనకవర్మనుఁజూచి) కనకవర్మా! నిన్నును మీచెల్లెలను నిటకు రప్పించిన కారణం బేమియో తెలియునా?

కనక—తెలియదు.

దుష్ట—తెలియదా! నేను చెప్పెదను. మిమ్ముల నిరువురను జంపుటకే. అంతకంటె మఱియొక కార్యమేమియును లేదు. (ఖడ్గము దొరఁ నుండి తీయుచున్నాఁడు)

చారు—(తనలో) అక్కటా! దుష్టాత్ముఁ డెంత సాహసంబున కొడిగట్టుచున్నాఁడు (దుష్టబుద్ధినిఁ జూచి) ఓరీ! ఇదివర కెన్నియో మహా పాపకార్యంబు లాచరించితివి. ఇప్పుడు పసికూనలఁ జంపుట కేల సాహసించెదవు? దీనివలన నీ కందుఁ బ్రయోజనం బేమియున్నది.

దుష్ట—ప్రయోజన మింతటచేసెదే (కనకవర్మునిఁ జూచి) రమ్ము; కనకవర్మా! ముందుగా నాఖడ్గంబునకు నిన్నే యిచ్చెద— (ఖడ్గము నెత్తుచున్నాఁడు)

తార—పినతండ్రీ! మా యన్ననుఁ జంప వలదు. నన్నుఁ జంపుము.

దుష్ట—తరువాత నీవు (కనకసేనునిపై కత్తి నెత్తుచు)

చారు—(దుష్టబుద్ధినిఁజూచి) దుష్టశీలా! దుర్మార్గవృత్తియందు నన్నుఁ బ్రవేశపెట్టుటకై ప్రయత్నింప నేనందుల కియ్యకొనకుండుటఁ జూచి, యీదెఱంగూహించితివా?

తే. గీ. బాలు, సుకుమారు, సుగుణాల ♦ వాలు నవి
శాలు, శశిబింబవదను, లే ♦ శంబుకగుణ
బూనకి ఖరాసిచేత ని ♦ ష్కృపమిఁగూల్చ
జేతులెట్లాడు నీకునో ♦ చెనటి వినుము.

ప్రార్థ నాపూర్వకంబగు నావాక్యంబు లాలించి నీ రివి విడువుము.

(9) బేహాగురాగము ఏకతాళము.

ప॥ పితృసమానుడవు మరి పినతండ్రివిగద ప్రియమున మముగను
మయ్యా దయతో మా నుడివినుమయ్యా

అ॥ ప॥ పుత్రులమగుదుము శత్రులభంగికి పూర్ణాగ్రహమున గాం
చకె॥ పితృ॥

పితృహీనులుగా మముచేసితి వదిచాలదా పుత్రదుఃఖంబు
నాజననికి మరల సంకల్పింపనెంచితివా॥ పితృ॥

ధాత్రినెంతైన నిన్నుదలంచి । అన్నపుత్రులను అన్యాయంబుగ
వధించిన నరే॥ పిత్రు॥

తార—పితృసమానా! నీయన్నబిడ్డలమగు మమ్ము గాపాడుటకు మారుగా నీఖడ్గంబునకు బలినొసంగఁదలంచితివా! మేము నీకేమి యపకారము చేసియుంటిమి. మహాక్రౌర్యముబూని మాతండ్రిని వధియించి మమ్ము బితృవిహీనులుగా జేసితివి. అది చాలదా!

కనక—అయ్యో! మాతల్లికిదివఱకు భర్తృశోకంబుగూర్చితివి. ఇంక బుత్రశోకంబుగూడఁ గూర్పఁదలంచితివా?

తే. గీ. పతివియోగమునకె తన ♦ భావమందు
మిగులఁగుందుచుఁ గృశియించి ♦ నెగడుచున్న
జనని యియ్యదికూడ దాఁ ♦ గనినయేని
బ్రతుకగలదె దేహమున జీ ♦ వములదాల్చి.

(కొడుకు నుద్దేశించి)

చారు—హా! కొడుకా! నీకెంతయవస్థ తటస్థించినదిరా.

తే. గీ. అన్నకొడుకంచు నొక్కింత ♦ యరయకుండ
జిత్తమున గృపసింతయు ♦ జేర్పకుండ
కఱకుగత్తిని గేలఁ గొంచు ♦ నటుకెఁబోవఁ
గాంచుచుంటిని కన్నులు ♦ కాలిపోవ.

దుష్టబుద్ధీ! నామాటలవినుము. వీరుగాని నేనుగాని నీకేవిధమయిన ద్రోహంబును జేసియుండలేదు. అట్టియెడల వీనినేల యకారణంబుగఁ జంపనెంచెదవు?

తార—(దుష్టబుద్ధినిఁజూచి) తండ్రీ!

చం. కనులనీరుగారఁ గొడు ♦ కా! కొడుకా! యని యేడ్చుచున్నమా
జననినిజూచియైన మము ♦ సత్కృపఁబ్రోవుము వేడుదాన; నీ

మః మునశాంతి జెందమీక ♦ మానసము న భయంబులో చెడిక
ఘనయసినీగహస్తమునం ♦ గాంచిన యంత నె మానునెంతయున్.

దుష్ట—ఇట్టి దీనాలాపంబులకు దుష్టబుద్ధి చిత్తంబు కఱుగదు. (కనకవర్మను జంపఁబోవును.)

చారు—

మ. తనయుఁడొక్కఁడు వంశముల్ నిలుపఁగా ♦ ధాత్రి సలిలఁ గాంచితిక్
ఘనకారుణ్య కటాక్షవీక్షణ సుధా ♦ కల్లోల పాథోధిపై
గని రక్షింపకయున్న డాపుటకున్నె ♦ రాంక్షించె దేలా! మనం
బుననూహింపు మొకింతమంచితనముల్ ♦ బుద్ధ్యంబు పైబ్బెడిక్.

దుష్ట—నీవా! నాకోరిక నంగీకరింపకయుంటివి. మఱియు నీక నకపాలుడు బ్రతికియున్నచో మఱి దెప్పుడయిన రాజ్యవిషయములైకల్లోల ముప్పుట్టును. తనతండ్రి రాజ్యమని నాపై నెప్పుడయినఁ గత్తిగట్టుటకై తలంచును.

చారు—హరిహరీ! ఇందులకా నీవీపసికూనలఁ జంపఁదలంచితి సోదరునిఁజంపి సమస్తరాజ్యంబును నియుక్తంబుఁ జేసుకొంటివి. మఱి ప్రిలందఱును నికధీనులైయుండిరి. ఇఁక నీతఁడు నిన్నేమిసేయును. పసి ని కంతసాహసముగూడఁ గలుగునా? పోనిమ్ము. నీకట్టియనుమాన మున్నచో మేమందఱమును నెందేని యీపురంబు విడచిపోయెదము.

దుష్ట—(సమీపించి) ప్రియసీ! నాయభీష్టము నీప్రదీప్తివని యిదియంతయు నవసరములేదు. రమ్ము. నాయభీష్టంబుఁదీర్చి పుత్రపు త్రికలతో సౌఖ్యంబుననుండుము. (మీఁదికిఁబోవును.)

చారు—దుశ్శీలా! ఏమిరా! నీపోగడుబోవుతనము. (తప్పించుకొనుచున్నది.)

దుష్ట—ఇంక నీవెన్ని చెప్పినను నిన్ను విడచువాఁడనుగాను. (మరల పైకిఁ బోవుచున్నాఁడు.)

చారు—ఔరా! పలుగాకీ! ఎంత చెప్పినను వినకుంటివి. (పరుగెత్తును.)

దుష్ట—ఎక్కడికిబోఁగలవు? (వెన్నంటి పరుగెత్తును.)

చారు—(భర్తనుద్దేశించి) హా! ప్రాణేశ్వరా! నీవున్నచో నాకీయిక్కట్లు రావుకదా. దుర్మార్గుండైన నీసోదరుండు నాకు మానహాని గలుగఁజేయఁ జూచుచున్నాఁడు.

తార—(దుష్టబుద్ధినిఁజూచి) పినతండ్రీ! మాయమ్మనేల యీరీతి బాధపెట్టెదవు? రక్షింపుము.

దుష్ట—(మరల చారుమతిని వెంటాడును.)

చారు—(పరుగెత్తుచు) హా! నాకింక నెవ్వరును రక్షింపువారు లేరు. భాగీరథీమహాదేవియే శరణంబగుఁగాక (పరుగెత్తుకొని పోవుచున్నది.)

దుష్ట—(పరుగెత్తి నిష్క్రమించి వెంటనే ప్రవేశించి తనలో) మహాసాహసముబూని యీనాతి నాకందక నదింబడబోయిన. కానిమ్ము. ఇదియుమేలే. (ప్రక్కందిరిగిచూచి ప్రకాశముగా) ఓరీ బాలఘాతకా!

బాల—(ప్రవేశించి) దేవా! ఏమిసెలవు?

దుష్ట—నీవు క్రూరుడునుగలిసి కనకవర్మతారలను నరణ్యంబునకుఁ గొనిపోయి వధించిరండు. పొండు.

కనక—తండ్రీ! నీవు......

దుష్ట—మాటలాడవద్దు (నిష్క్రమించును.)

బాల—(కనకవర్మనుజూచి) రండు.

(కనకసేనతారలను దోడ్కొనిపోవును.)



రంగము:—నదీతీరము.

[ప్రవేశము:—పల్లెనాయకుడు, వీరడు, లచ్చిగాడు మొదలగు పల్లెవాండ్రు.]

(10) పాట. ఘంటారావము ఏకతాళము.

ప॥ రారాపోదాము వలవేయంగ రారా॥

అ॥ ప॥ యీరిగా వేరిగా లచ్చిగా సింహాద్రిగా రారా
యీగోజువర్షసూడు యెంతైననూ గుండి రారా।
గిరోరి సూడు నూడు మబ్బేసిందాపర। రారా।
మారెమ్మతల్లికి మనమీదదయకల్గె యీరోజు సుబ్బుపట్టించెదరుశించి। రారా।

పల్లె—ఓరియీరా! ఇయ్యాలరోజు మాం బాగుందిరా! సూడు. మబ్బేసింది. వలలకు శాపలు బాగా సిక్కుతాయి.

వీర—ఏంపట్టినా మనలచ్చిగాడట్టాలి. ఈడు నిన్న మనందరికన్నా ముందే శాపలట్టడానికివచ్చి రాత్రింతా యిక్కడుండి మూడో శాపలట్టి రాజుగారిదగ్గరకు తీస్కెల్లితే రెండు వరాలిచ్చారంట.

లచ్చి—నాకొచ్చిందని యేడుకేడుస్తావు? నువ్వెక్కడా యియ్యాల పట్టరాదూ?

వీర—సూస్కోతమాషా! ఇయ్యాల నేను నల్లి నెమ్టాయి టు చిని బట్టుకొంటానో!

పల్లె—ఒకే. సంతోస్. ఈ వల్లమాలిన మాటలు. వలల వన్నండోస్.

(అందఱును వలలు నదిలోనికి విసరుచున్నారు.)

పల్లె—మాసెడ్డ సలేస్తూందిరా. మనమందరాం కలిసి యేదన్నా పాడుకొంటే యీ సలిబాధపోతుందిరా. వీరా! కానియ్యరా!

వీర—చక్కానిచిన్నాది-యేలేలో-నాపైని మక్కువగొన్నదీ-యేలేలో! (అందఱుఁగలిసి) చక్కానిసిన్నాది యేలేలో - నాపైని మక్కువగొన్నదీ - యేలేలో!

పల్లె—మూడోడ్డపాట తీశావురా, తీయండి. వలలు. సూస్తారే. (నీటిలో వేసిన వలలుతీసి) వీరా! లచ్చిగా! సూడరా! నాతమాషా! నావలలో కి యెన్నోటి నీటిపాలుగ పడ్డదో. (వీరను వలజూచి) నీవలలో కి అన్ని సిన్నసిన్న సేపలే. ఏదిరా! లచ్చిగానీవల. నీకుగూడా మంచి సేపమీను పడదిరా. అదృష్టం. నాశాప బుట్టపట్టగోస్. ఒక్క నప్పుంచి దొబ్బెయ్యాగునుం కూరొండమ్మత్తెప్పనోస్. (అట్లు సేయుచున్నాఁడు.)

వీర—మల్లి! సూస్తు కాసుండారెందుకు. వలలుమళ్ళియెయ్యాక.

వీర—లచ్చి—(వలలు నదిలో వేయుచున్నారు.)

[పల్లవాండ్రున్న స్థలమునకించుక దూరముగా
చారుమతి ప్రవేశించుచున్నది.]

చారు—(తనలో) అక్కటా! ఆదుర్మార్గుండగు దుష్టబుద్ధి యెంతటి సాహసకార్యము సేయఁదలఁచినాఁడు. భర్త గతించినను, పుత్రుఁడు పుత్రికయు నుండఁగా నెమ్మి శోకమున మ్రగ్గియున్న నన్నాదుర్మార్గుండట్టిసంకటమును పాలుజేయ నెంచెను. ఇఁక నేను జీవించినందువలన బ్రయోజనమేమున్నది. నేనువానికంటఁబడితినేనిబలవంతము గనైన వానియభీష్టము దీర్చుకొనక మానఁడు. దుర్వ్యాళి మందుటకన్న మరణమే మంచిదికదా.

తే. గీ. భర్త తమ్మునిచేతఁ గూ ♦ ల్పంగఁబడియె
బిడ్డలనుజంపు పనికిఁబం ♦ పింపనెంచె

నెవ్వరికిగాక ప్రాణముల్ ♦ నేను మేన
దాల్చి జీవించుదానను ♦ ధరణియందు.

(కనకవర్మను నుద్దేశించి) తండ్రీ! కనకవర్మా!

సీ. నిను బ్రాణములకంటె ♦ నెక్కుడుగ జూచు
చుండి యెపుడు గాంచు ♦ కొండ; నీదు
భంబే, తనకుచేను ♦ భావము నూహించి
నీమనినాశనము ♦ జేసె; యుక్త
వయసువచ్చినయంత ♦ ధన్యాంగనకరం బ
ంబు పట్టజేసి ♦ నేయుచుండు
సకలసామంతరా ♦ జ్యసముదంబు నెరా
దారు నెండ లెఱుగ ♦ దాచియుంచు

తే. గీ. భవ్య భవదీయజనకుండు ♦ ప్రాణములను
విడిచి సురలోకమునకుం జన్ ♦ వెడలినాడు
తండ్రి విధ్వంస నెవ్వరి ♦ ధర నీయందు
గావరా దుంపురుషుల ♦ ...

(తారనుద్దేశించి) కుమారీ! తారా!

శా. ధన్యశ్లాఘ్యము జెందునట్టి నిను ♦ ధన్యా శిరోరత్నము
గన్యాదానము జేసి యొక్కనికి నే ♦ నీ భాగ్యము గా
జన్యల్ మోదమునందగానను ♦ స్వాంతంబునం దెంచు నా
జన్మశ్రీసిద్ధి నీమతండ్రి యకటా ♦ స్వప్నంబు జేసెంగదా.

ఇంక నేనును దుష్టబుద్ధి కారణంబునం బ్రాణంబులు బాయుచుంటిని. ఇప్పుడు తల్లిదండ్రులులేని మిమ్మెవ్వరు రక్షింతురు? (దుష్టబుద్ధిని దలంచుకొని) అక్కటా! దుష్టబుద్ధి మనయెడల నెంతక్రౌర్యంబు నూహించినాడు.

సీ. అన్నబిక్షలటంచు ♦ నాత్మలోపల నెంచ
దాయగా తేన్నింతో ♦ డాసివేడ
పసిపాపలనుజంప ♦ పాపమంచునుదోచ
దాయగా దాయగా ♦ దలచెగాని
పరకాంతలనుగోర ♦ పాపం బనుచును
దోచదే దుర్బుద్ధి ♦ తోచెగాని
తన దుష్ట కార్యముల్ ♦ జనులెల్ల నగుదురం
చెంచదే దర్పంబు ♦ మించెగాని

తే. గీ. కట్ట! దుష్టబుద్ధిగాంచి ♦ కలుషమూను
సాహసముగాని వచియింప ♦ సజ్జనములు
లేర! నగరంబునందున! ♦ లేకయుండి
రా మిగుల కూర్తిరుడంచును ♦ రాదుగాని.

(ఇంచుక యూరకుండి) ఇప్పుడు నేనింతగా విలపించినందువలన బ్రయోజనం బేమియున్నది. ఇక నేనీభాగీరథింబడి సుఖించుటయే మేలు; కాని నావార్త నాబిడ్డల కెవ్వరెఱింగింతురు. కానిమ్ము! ఈ గంగాభవానినే వేడుకొందుగాక. (నదింజూచి.)

సీ. దుష్టబుద్ధియనెడు ♦ దుర్మార్గుకతమున
దమతాండ్రి నిరాశ ♦ తవదుచున్న
పసికూననునీడి ♦ భయమునంది మానవాం
నికే; నిప్పు నినుం జేరి ♦ నేనుగూడ
తనువుగోల్పోవగా ♦ దలచియుంటిని; నిటు
నచుంజూచి హాహారవంబో ♦ రనుచునేడ్చు
నీవుగాక నుదిక్కు ♦ యెవ్వారలును లేరు
పుణ్యవాహినివంచు ♦ బాలువుమీ

తే. గీ. సకల జనములఁ బోషించు య ♦ శంబుగన్న
నిన్ను వినుతింపఁ గఁ దరమా నె ♦ యఖిలలోక
జనని ; నా మొఱ నాలింపు ♦ సత్వరముగ
నామనంబు చెదరఁగఁ బు ♦ నంబ చాల
కరుణ నిక్కింతఁ దాల్పంగ ♦ గాఢ నాపై.

పల్లె—ఒరే! పిరమా! ఆడఁజూసావు. అడుగుసూరాపు, యెవరో అమ్మోరు నదిలో కొచ్చిందికే. తానమాడడానికి కామోసు.

వీర—ఓరయ్యి తే సుపకొప్పు రాసె దుకేస్. మనసా పలగోలమునం సూస్కుందాము. వలచేస్. యోరా! లచ్చిగా మొగలాసూస్తున్నా. యియ్యాల కెల్లాగైనా ఓవరాసామ్ము కొంచణి సీలు కల్లకపోతే సిపిల్లాము మాకి మాంపెపడి. సీపురుచ్చుకొని ఆడే బాదటం మొదలెడ్తాది.

చారు—ఆలోచన యేల. వెఱ్ఱదాననై నా వార్తి బ్రహ్మలకేత్రం గింపుమని యింగింగిను వేఁడుకొనుచుంటిని గాని, గుర్తిబుద్ధి నావిష్టలను మాత్రము బ్రోగి కొసిచ్చునా? ఇక నేను ఉమెంబడెదను. (చేతులు జోడించుకొని.)

తే. గీ. అమ్మరో! ముందు జన్మకు ♦ ననునాకుఁ
జత్రిసేయుఁడే పతిగాఁగ ♦ జేయుమమ్మ
నన్ను నీలోనఁ గల్పుకో ♦ నగదమ్మ
కరుణఁ బూనుము గిరిజ నం ♦ గాభవాస.

(నదిలోఁ బడును.)

పల్లె—ఒరేయి! కొంపమునిగిందిరోయి. అదంటో అనుకొన్నాను, ఆ యమ్మోరు నదిలోఁ బడ్డది. మీరిక్కడ వుండండి. నావల వేసి ఆయమ్మను తీస్తాను. (వలదీసుకొని పరుగెత్తి చారుమతి పడిన స్థలమున వేసి యామెను దీయుచున్నాఁడు.)

చారు—(తనలో) చావవలెనని కొన్నను కావలసినప్పుడది

రాదని పెదలు చెప్పుదరు. అయ్యది నేడు నిజమైనది. ఈపల్లెవాడు నన్నేటికిఁ దీసినాఁడు. ఇఁకను భగవంతుడు నన్నెట్టికష్టముల పాలుజే యఁదలంచి యున్నాఁడో.

పల్లె—(చారుమతినిజూచి) అమ్మోమ్మరూ! మీరు ఆయాసం తీర్చుకోండి. భయంలేదు. సూస్తుండగానే యేరులో పడ్డావెందుకు బతకడానికి యిష్టంలేదాటమ్మా.

చారు—నాయనా! నీవెవ్వరవు. దేహముపైరోసి నదియందు బడిన నన్ను బ్రదికించితివేల?

పల్లె—సత్తెప్రమాణెం సూసి ప్రదుకొంటానా! ఎంతమాట. (ఇంచుకయూరకుండి) నీసంగతేంటి? యేరులో యెందుకుపడ్డావు కూంత సెప్పు.

చారు—ఓ ప్రాణదాతా! పల్లెనాయకా! నేను పాండ్యదేశపు రాజైన చిత్రసేనుని భార్యను. నానాథుని నతనితమ్ముండగు దుష్టబుద్ధి వధించి నన్ను గష్టములపాలుసేయఁదలంప, నేను బ్రదుకుపైరోసి యీనదిం బ్రవేశించితిని. నా పిల్లలనుగూడ దుష్టబుద్ధి వధింప నెంచినాడు.

పల్లె—(తనలో) ఇది మా సక్కనసన్నది. దీన్నిసూస్తే నాకు యెకారం పుట్టుతున్నది. నేను పెల్లగాకిన్ని యాసువేసి యింటికి తిస్కానిపోయి పెండ్లాడాలి. (ప్రకాశముగా) పిల్లానీకొచ్చినభయం లేదు. నాదగ్గిర వుండొచ్చును. నీబిడ్డలసంగతి కనుక్కొంటానులే. పాపలమ్మ డాన్కి మావోళ్లు దుష్టబుద్ధిదగ్గిరకు యెల్తుంటానులే. దా. మాయింటికిపోదాము. మాయింటి దాస్కెమ్మల్లే నిన్ను సూస్కొంటాను భయంవద్దు. (చారుమతితో నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.



సంగీత కనకతార.

ద్వితీయాంకము.

రంగము:—అరణ్యము.

(11) పాట. పిలూ! ముఖారి రాగము . ఏకతాళము.

ప॥ హా దైవమా మాయామయమా మాకేటి శోకము,

అ॥ ప॥ మాకు గదృష్టము లేదా గలిగెను మాతాపితలు మాయ
మయ్యె॥ హాదై॥
ఆపద్గ్రస్తుల రక్షించి ఆరోగ్య మమ్మా మాపరణ్యమున
దా నధిపతి రాపెను భటులిక। హాదై॥

[ప్రవేశము—కనకసేనుఁడు—తార—కర్పూరుఁడు—బాలకాంతకుఁడు]

కర్పూ—(కనకసేన తారలను జూచి) త్వరగా నడువుడీ! పూరి
కేదిక్కుఁబోవలయునో నాకేమి? దిక్కులేనే మాకు చెల్లనారిపోయెనో
యెల్లన్నది.

కన—కర్పూరుఁడా! నీవిప్పుడు మా దుస్థితి నేటికి చూచెదవు?

తే. గీ. బాలసుకుమారి గుణజాల ♦ బేల, యెపుడు
కంటకావృతమైనట్టి ♦ కాననమున
నడచి యెఱుఁగదు కావున ♦ నడుగులిపుడు
తడఁబడుచు నున్నవోకింత ♦ తాళుఁడయ్య.

అధికారము వచ్చినదికదాయని యిదియంతయు మాపైన వినియో
గింప దలఁపకుఁడు. కాలమెప్పుడును నొక్కతీరున నుండదు.

బాల—అయ్యా! ఈమాటలకర్థ మేమనియున్నది? మేము చేయవలసిన పనిగూర్చి స్పష్టముగాఁ జెప్పకొని మందారిని మేము పోనీయము.

తార—(తనలో) వీరి నోటినుండి యీమాట వెలువడఁగానే నాశరీరంబంతయుఁ గంపితమైనది.

కనక—(తారఁ జూచి) సోదరీ! బాల్యమునందే మనము తండ్రి లేనివారలమైతిమి, మనలను మాదుకొనుచుండఁ దల్లియైన జీవించి యుండునని తలంచఁగా దుష్టబుద్ధి కారణంబున నమ్మయుఁగూడ మనల విడఁజాసి ప్రాణములఁ ద్యజించి యెచ్చటికో పోయినది. ఆహా! మన బ్రతుకెట్లుగా మారినది.

తార—అయ్యా! ఇప్పుడు మనము విచారించినందువలనఁ బ్రయోజనమేమున్నది?

తే. గీ. ఒక్కరికిఁగూర్చి మదినివే ♦ కొకరు వింత
నొందెదేఁటి యవసరంబులే ♦ దుండ జేసె
నాకు పితరాడి; తండ్రిఁజా ♦ వ్మాడి నమ్మ
నా కెఱుఁగఁజేసె మ ♦ నల వధింప
నిరంకుశనాజ్ఞ గావించె ♦ వెలయుకతన.

గావున నిప్పట్లు చింతింపవలసిన పనియేమున్నది?

బాల—కనకవర్ణా! మనము గమ్యస్థానము జేరుకొన్నాము. మిమ్ములను వధించే స్థలమిదే. ఇఁక మీరు మరణంబునకు సంసిద్ధులై యుండుఁడు.

తార—అయ్యో! మమ్ములను జంపివేయుదురా! నన్నుఁ జంపి మాయన్నను విడువుఁడు.

బాల—ఇద్దరిని జంపుమని దుష్టబుద్ధి యాజ్ఞయై యున్నది?

తార—(కన్నీరు గార్చుచు) అయ్యలారా! మీరింత క్రౌర్య

ముబూనఁదగదు. నాప్రాణము నంగీకరించి నన్ను విడిచి వేయుము. ఎచ్చటికైనఁబోయి బ్రతుకుదుము. నన్ను వేఁడికొందును.

కన—కింకరులారా!

సీ. కన్నీరు మున్నీరు ♦ గాఁ గార్చుచున్న
వేఁడుచున్నది యిదె ♦ జాలిఁ జూపుఁడయ్య
తనప్రాణములనైనఁ ♦ దన గారాకి ప్రియో
బితమిలకిల్లాము ♦ గాదుసుమ్య
ఏపాపమెఱుఁగని ♦ యీపసిబాలుని
ప్రాణంబుదయయుంచి ♦ బ్రోవుఁడయ్య
కేలకుఁగత్తులఁజూచి ♦ కంపమూని యీతఁడు
భయమున వణఁకె ♦ నిదె చూఁడుఁడయ్య

తే. గీ. సకల భూపాలకోత్తమ ♦ శ్రేష్ఠుఁడైన
శ్రితజనానురక్షకుండు ♦ చెలగునీతఁ
డతని బిడ్డలమయ్య మే ♦ మార్తిఁ గూర్చి
వేఁడుచుంటిమి దయఁగాచి ♦ బ్రోవరయ్య.

బాల—నాయనా! మమ్ము బ్రతికిమారేల తేవు? ఎవరో వచ్చి మొనము న్నది? దుష్టబుద్ధిసంగతి మీరెరిఁగియున్నదేవా? మాటాడవు.

తార— కింకరులారా! ఇంతవరకును మీరు మా తండ్రిగారి పోషణంబున దనరినారు. ఈ దుర్మార్గుఁడగు కౌశికుఁడు మా తండ్రిని వధించి యీరాజ్యము వశము జేసికొనియుండి, మాంమొదలఁ జంపను గాకృత్యము జేయ సాహసించినాడు. పసివాండ్రము నైనమాంపై మొదల నెట్టి విధమైన ద్రోహంబును జేయుడు రేరు. నన్ను లను జంపినందువలన మీకువచ్చు లాభమేమియును లేదు. మహా రాజ గర్భంబున జన్మించిన మేమింతవరకును మాతండ్రికి భృత్యులై యున్న మిమ్ముల వేడుకొనుచున్నంతటలకైనను కృపఁదలంచి మమ్ము

జంపక విడిచిపెట్టుఁడు. దీనివలన మీకెంతయుఁ బుణ్యము కలుగును.

కన—బాలఘాతిగా! మా ప్రాణంబులు మీరు తీయుదురని మేమెంతమాత్రమును విచారింపము. కాని యకారణముగా మేము వధియింప బడుచుంటిమికదాయని చింతింపుచున్నాము. ఈదేహంబు లెప్పుడయినను బోవలసినదే. ఇదివఱకె మీరనేక హత్యలుగావించి పాపంబుగట్టుకొనియుంటిరి. ఇట్టి మహాపాపకార్యంబు లాచరించుటంజేసి మీరు నరకకూపంబునఁ బడఁగలరు. అదియుంగాక మీరును బిడ్డలుగన్నవారలే కావునఁ బుత్రవాత్సల్యమెట్టిదో మీరును నెరిగియుంటిరి. మీరు మాయందుఁ గృపాంతరంగులై యిప్పట్ల మమ్ము విడువుఁడు. మేమెట కేసిపోయి జీవించెదము. మాచే నింతగా బ్రతిమాలించుకొనుటకుఁ మీకంత శ్రేయస్కరముగాదు. మీరును యోజించి చూడుఁడు.

క్రూర—(బాలఘాతకునిజూచి) ఒరే! బాలఘాతకా! ఇదివఱ కనేక హత్యలు జేసినానుగాని పిల్లను జంపడానికి చేతులు రాకుండా వున్నాయిరా—ఏమయితే అయిందికాని వదిలివేశాదాము.

బాల—అవునురా. ఇప్పుడు మనము దుష్టబుద్ధదగ్గరకువెళ్ళి. యేమని చెప్పుదాము?

క్రూర—చంపేశామని చెప్పుదాము. ఏంచేస్తాఁ డేమిటి. ఇందులో మించిపోయినదేమున్నది.

బాల—నాకు అల్లాగేతోస్తూవుంది. (కనకవర్మతారలనుజూచి) మీరీవేపుకు యెప్పుడు రాకుండా యెక్కడో పొట్టపోసుకోండి.

కన—తలారులారా! మీకు శుభంబులు గలుగుఁగాక. భగవంతుండు మీయందుండి మమ్మురక్షించుటకు మంచిబుద్ధి ప్రసాదించినందులకు మాకు మిగుల సంతోషముకలుగుచున్నది.

బాల—ఇంక మేము పోయివచ్చెదము. రారా. (కూఁతునితో నిష్క్రమించును.)

తార—అయ్యయ్యో! [illegible] కృపవలన విరిచెట్టుల నుండి యివతలకుఁ బడి బ్రదికితిమి.

కనక—చెల్లెలా!

తే. గీ. కూఁతు[illegible] ♦ కొ[illegible]
[illegible] ♦ బాలు[illegible]
[illegible] విడచెద ♦ [illegible]
ముక్క[illegible] ♦ [illegible]గాదె.

అది యట్లుండనిమ్ము. [illegible] బ్రయోజన మేమున్నది?

తే. గీ. తిండి [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
బ్రదికియుండిన [illegible] ♦ [illegible].

తార—అయ్యయ్యో! భగవంతుని కృపయున్నచో నన్నును మనము చూడకయుందుమా?

కనక—సోదరి! దీనిఁ గూర్చి [illegible] నేమని [illegible]గలను?

తే. గీ. మఱది [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
మునిఁగి [illegible]నో! ♦ [illegible]
కష్టముల నందుచున్నదో ♦ [illegible].

పదియేండ్లు [illegible] చూడఁగలము. (ఇంచుక యూరకుండి) [illegible]! ఇంచుక [illegible]

నడుచుము. మనము సంధ్యాసమయముగాకుండ నేదేని పురము జేరుకొనవలసి యున్నది.

తార——(నడచుచు) అబ్బా!

(12) పాట. హిం॥ కన్నడరాగము - రూపకతాళము.

ప॥ కష్టము మాకిట్లు బెట్టి దైవమో హాతవిధీ.

అ॥ ప॥ పుట్టినిమే పెనిమిటిని పుట్టిల్లు విడనాడి నేనిటు కష్టములన్
బడుచుండగ విధినాసేయ॥ కష్టము

కనక——తల్లీ! ఏమిది. మిమ్ము నుద్ధరింపుచున్నదే నా యేమి? అకటా? ఎంతయవస్థ వచ్చినది. బాల్యంబునందే యిట్టి యిక్కట్టులు పడుచుంటి వికదా?

తే. గీ. చెల్లెలా! రత్నసౌధని ♦ శ్రేణులందు
మిగుల నాయాసమందుచు ♦ నెగడుచున్న
కంటకావృత్తమౌ ఘోర ♦ కాననమున
నడచుచుంటివి యడుగులు ♦ తడబడంగ.

తే. గీ. ఎంత వేడిన యశనిశ్శబ్ద ♦ యొసఁగుకేని
జన్మంబులు గర్భనిర్భేది ♦ నమ్ముచుండు
పూర్ణచంద్రునిబోలు నీ మోమ్ము మిగుల
వాడియుండెను నిశయందుఁ ♦ బద్మమట్లు.

నిన్నుఁజూచిన నాకు మిగుల చింతకలుగుచున్నది. ఎన్నఁడును నెండ కన్నను వానకన్ను నెఱుంగని నీవిపుడు ఘోరారణ్యమున నిట్టియాయాసమందు చుంటివికదా. ఎంతవారిగర్భంబున జన్మించిన నేమి? (భగవంతుని నుద్దేశించి.)

మ. చతురంభోధిపరీతముద్రికమహీ ♦ సామ్రాజ్యభారంబునా
యత బాహాయుగళంబునన్ నిలిపిరా ♦ జౌఘంబు సేవింపఁగా

క్షితిఁ బాలించెను నిత్యసేన నృపతి ♦ శ్రేష్ఠగుణుండు తానేగాదు
శ్రుతిమార్గంబెఱుఁగఁ గజాలనుకొనకుమా ♦ తండ్రీ! మముఁ బ్రోవవే.

పరమేశ్వరా! మహారాజు నృపాలుండు మాకిట్టి సంకటంబులఁ గూర్చుటకు మేము నీయెడల నేయపరాధము చేసితిమి?

తార—అన్నయ్యా! కాలమంతయు మారిపోయినది. ఎక్కడి భగవంతుఁడు? ఎక్కడి ధర్మము? సత్యవంతులైనవారును బరాంగనల గవయకుండువారును, భగవద్భక్తి కలవారును, పెద్దలయందు గౌరవము కలిగియుండువారును, సుఖంబుల బడయుదురా?

తే. గీ. సత్య మడఁగింకెను పోయెను ♦ స్వామిభక్తి
వాడిపోయెను శౌర్యగుణంబు ♦ లణఁగిపోయె
దైవభక్తియు నశియించె ♦ ధర్మదేవత
నిలచియుండును ధరణిపై ♦ నలిగిపోయె.

ధర్మంబు నశించుచున్నప్పుడు భగవంతుఁడు మాత్రమున్నాఁడా?

కనక—ఇంతయును మన మొంటిగా విచారింపనము విధాతవ్రాసిన వ్రాత తప్పదు. కాకను మన మెన్నికష్టములఁ బడవలసియున్నదో యని మాత్రము నేను చింతింపుచుంటిని. నాకేమి? సుకుమార శరీరవు. ఎన్నడును గృహంబు విడిచిన దానవు కావు.

తే. గీ. ఎండిగాలి కసంబాలఁ గనఁజాల ♦ నలినమిన్న
పద్మపత్రనిభంబైన ♦ పాదయుగళి
యరుణకాంతిని వహించె ♦ నడవియందు
గఱిన పాషాణములు సోకి ♦ గ్రాలుకతన.

తార—అగ్రజా! నీవు నన్నుఁ గూర్చి చింతింపవలదు. నామూలమున నీవు కష్టపడుచుంటివి.

కనక—అమ్మా! నీవెప్పుడును నట్లు తలఁపవలదు. ఎంతమాట యంటివి. నీవు నాకు భారమా?

తే. గీ. అవనినున్నచో నన్నుని ♦ న్నాళ్ళకైనఁ
గాంచి, యానందింతుఁ గూడి సు ♦ ఖాప్తిఁగలము
గాకయున్న నిహపరమే ♦ కముగ నెంచి
యుండనెంచి ప్రాణములఁ బా ♦ యంగఁగలము.

తార—(ఇంచుకనడచి) నాగ్రజా! ఈప్రాంతమునను నెచ్చటను జలంబులు లేవుగాబోలు. దాహముగనున్నది.

కనక—నెనుమూపు మేరంగ నెక్కడను జలంబున్న జాడ గానిపించుటలేదు. అయినను నీప్రాంతమునను దెచ్చుటకైన యుండకపోవు. నను చుటుంజేసి నిన్ను నీంగుల కప్పయుంటిని. గ్రామవాయువు నుక్కసేవించుట విశ్రమింపుము. నేనుగిన నీకుఁ జాలమును గొని తెచ్చెదను.

తార— అన్నయ్యా! పోవద్దు. నాకు దాహమక్కరలేదులే. నాకై నీవు శ్రమపడవలదు.

కనక— అమ్మా! నీవు సందేహింపకుము. నీవు మిగుల దాహముగొనియున్నట్లు నీ మొగమే తెలుపుచున్నవి. నేను సత్వరంబుగనే వచ్చెదను. నీవుమాత్రము జాగరూకురాలవై యుండుము.

తార—నీవుమాత్రము శీఘ్రముగా రావలయును.

కనక—సత్వరమ్ముగనే వచ్చెదను.

(నిష్క్రమించుచున్నాడు.)

(13) పాట. యమునా కళ్యాణిరాగము - ఆదితాళము.

ప॥ తల్లి శాంకరీ నిత్యానందకరి కలుషహారీ కళ్యాణీ కాత్యాయనీ॥
తల్లి॥

అ॥ ప॥ పిల్లలమమ్మా పితృవిహీనులము యిల్లూ వాకిలీ తల్లీ మాకిటు లెల్లవిధంబులదిక్కు నీవేగాన చల్లని సత్కృపచల్లి బ్రోవవే॥ తల్లి॥

తార—(తనలో) ఆక్రూరుండగు దుష్టబుద్ధి మా కెట్టియిడుములు

కూర్చినాఁడు. ఆ కార్యమ్ము నెఱవేర్పఁదలఁచిన సాహస కృత్యము నకు భీతిల్లి నాయమ్మ యేదారిఁబోయెనో. జీవనము [illegible] [illegible] రెమ్యా, నా బాలురు నా స్వాధనము [illegible] నా [illegible] పాశ్చాత్యవిద్య [illegible] పిచెత నాకే [illegible] మారు [illegible] వేసుకొంటిని, కాని యిప్పుడింకను బహుధికలాభమును చూపింపుచున్నది. కాలచక్రా! నీవు [illegible] దగినదానిని. [illegible] ప్రపంచములో నేనే నన్ను ధనికునిగాఁ జేయుము. [illegible] నిలుపేదిగా [illegible] జేయుము. (ఇంతలో కి యొకరివంక యొకరు జూచి) [illegible] వె చ్చుచుండిగిన యున్న యింకను రాజారెను. పులుల [illegible]బులును, సింహనాదంబులును, హృదయభేదనం గావింపుచున్నవి

[రాముఁడు—భీముఁడు.—ఇరువురు దొంగలు ప్రవేశము.]

రాము—(భీముని జూచి) యిక్కడకళ్లా దొంగయింది గొప్ప దిరా. దాన్ని మించింది యింకోటిలేదు. డబ్బు సాలా సంపాయించా లంటె యిదొకటి నేర్చుకోవాలి. చిన్నపనులకింకు యిది సాలా [illegible] కన్నంతవ్వటం సరేకదా. బజాల్లో రద్దీగా ఉండప్పుడు వచ్చేపోయేవాళ్ల జేబుల్లోవిలాంగటం, సత్రాలదగ్గిర రాత్రిళ్ళు పండుకొన్న అవివాళ్ళ మెళ్లల్లో వి కత్తిరించడం మొదలయినవి సాలా శాఖలున్నాయిరా.

భీము—నీకు తెలియని వేమున్నాయిరా. నువ్వు దొంగలకు గురువువే అయితివి.

రాము—ఏం గురువురా. మనోళ్లల్లో కల్పికట్టు లేదోయ్. ఈన డాన అమ్మోరికి పూజ్జనం సరిగ్గా సేయకపోవడంవల్ల మన దొంగతనాలు సాగడంలేదు. ఆయమ్మ మనమీద సిన్నచూపు సూస్తావుంది. నేను సెప్పినట్టల్లా యింటేనా మనోళ్ళు ఏం తమసా అయిపోయింది.

భీము—పాపం యిన కేంరా.

రాము—ఏం యినడం. సిన్నరాత్రి ఒక సెట్టిగారింట్లో దూరినప్పు,

న్నాను. ఒక సాటిమిటికలే. అమ్మోరుకు పండుగ సేయడానికి సారాకొన వదురామరి. అందుకని సారాకొట్టుకు కన్నం యేసి రెండుపీపాలు దొళ్లింతుకొద్దామంటే యేక తెగసిరినారు. ఎల్లాగయితేనేం వచ్చారులే. కాని అమ్మోర్కి వేడుక సెయ్యడానికి ఒక కన్నెపిల్లను బలిస్తామా. అమ్మోర్కి మనమీద యెల్లా దయవస్తాదనుకొన్నావు.

భీము—త్వరగా నడువ్రా. మనోళ్ళు కనిపెట్టుకొంటారు.

(ఇద్దరు నడుచుచున్నారు.)

భీము—(కొంచెము నడచి) ఒరే! రాముడూ! ఇదేంటోయి. ఇక్కడ తళతళా మెరమెరాలాడుతూంది. ఎవరో ఆడమనిస్సిలాగుంది. యెవ్వరు లేకుండా ఒక్కత్తె వుంది రా. కారణమేంటో కూంత కనుక్కుందామా యేంటి.

రాము—కనుక్కొందామరి. (సమీపించి) పిల్లా! మీది యెవ్వూర్గా.

తార—అయ్యలారా! మీరెవ్వరు?

రాము—మేమా! యీ సమీపంలో వున్న పల్లె లోకేమూది. నేను కాశీకిపోయి వస్తున్నాము. నువ్విల్లాగ వొంటరిగా యున్నావేంటి.

తార—కొన్ని కారణాంతరములచేత నేనును మాయన్నయు పిల్లలిద్దరు ముల పాలయి పోతిమి. ఆతఁడు జలంబులకొరకై ప్రాంతమునకే యరిగినాడు. నేనాతని రాకకై వేచియున్నాను.

రాము—(భీమునితో రహస్యముగా) ఏదన్నా "జేలు" వేసి దీన్ని అమ్మోరుగుడికి తీసెకెల్లాలి. (ప్రకాశముగా తారతో) అయ్యో పిచ్చితల్లి! ఆయనకోసం చూస్తున్నావా? ఇంకా ఆయన. * *

తార—అన్నలారా! అట్లు పలుకుచుండిరేమి? అతనిని మీరు చూచియుండిరా?

రాము—ఆయన ఎవ్వరో మాకేమి తెలుస్తుందికాని ఆయన

మంచినీళ్ళకోసం మాత్రం యెతుకుపంపుడాగా హఠాత్తుగా పొదలోం చి పెద్దపులివచ్చినోట కఱచుకుపోయింది.

తార—ఆహా ! అంతడే నాయనా యింతమాట వినాల్సివచ్చెను. (మూర్ఛిల్లి లేచి) హా ! అగ్రజా !

చం. జనకుని, దుష్టబుద్ధియగు ♦ నాపినఁ; దల్లియు నాత్మనాథునా
తనికి భయంబునొందితన ♦ దారిని బోవునఁ; శోకమున్న నా
మనమున మిగ్గిగియుంటి గుణ ♦ మాన్యుడనీవి యెంచుచు, నో
యనుజ ! యిదేలనిక్కువు ♦ న్యాయమె నన్విడనాడిపోవఁగ.

అక్కటా ! జలంబులు గొని తెమ్మని నిన్ను నేనేల పంపితిని?

తే. గీ. తగునె యింతటి ఘోరంబు ♦ తారమాను
నొంటిగాఁ జేసిపోవ నే ♦ త్లోక్కి సీత
జొత్తె మక్కటా నకు గూడ ♦ నేనినిన్ను
నెవ్వు పడియున్న చోటికి ♦ నంపమనుగ.

అయ్యో! నిన్ను విడచి నేనుమాత్రము జీవముం ధరించియుండగలనా?

రాము—చచ్చినవారికోసం యేడిస్తే యేం లాభం చెప్పండి. మరల వచ్చెదరా?

తార—అయ్యో! నాయన్న యింకి రాఁడూ. రామా. హా! సోదరా!

(మూర్ఛిల్లుచున్నది.)

రాము—ఒరే! నేనేసిన యెత్తు బాగానే పడిందిరా. చూడు. మూర్ఛనొందింది. యింపాదిగా మనం యిద్దరము యీపిల్లను కాళికాదేవిగుడికి తీస్కొనివెళ్ళుదాము. మనకోరిక యిప్పట్లకు పండింది. అమ్మోరి దయవచ్చే రోజువచ్చింది. ఏదయినా పెట్టిపుట్టలిరా.

భీము—నీవు చాదస్తం ముండాకొడుకువు. కబుర్లు చెప్పుతే యీపిల్ల మళ్ళీ లేగుస్తుంది. కానీ. పదీ.

రాము—అల్లాగయితే కానియ్యి (ఇరువురుగలసి తారను తీసుకొనిపోవుచున్నారు.)

[కనకవర్మ ప్రవేశించును.]

కన—(తనలో) జలంబులు గొనితెచ్చుటకు మిగుల తడవైనది. నాకై నిరీక్షింపుచు నా చెల్లెలెంత భయంబునందుచున్నదో. (ఇంచుక నడచివచ్చి) ఈస్థలంబునందే కదా నా సోదరిని విడిచి వెళ్ళితిని. ఆమె యిచ్చోటను గానరాదేమి? (ఇంచుక నడచి నలుదెసలం బరికించి) అక్కటా! ఆమె యెచ్చట కనుపడదేమి? ఈయరణ్యంబుననున్న విచిత్రంబులఁ జూచుటకు అరిగెనేమో! (ఆలోచించి) నేను లేనప్పుడామె యట్లు చేయునే. (ఇంచుక యూరకుండి) అయ్యో! ఏమైనదో కదా. (తారనుద్దేశించి)

తే. గీ. దాహబాధను దీర్పఁగాఁ ♦ దలచి జలము
వెదకి గొనిరాఁగ నన్నిడి ♦ యరిగినాఁడ
వింతలోపల నన్నుఁబాసి ♦ యెందుఁ బోతి
వా! యెఱుంగఁజాలకుంటి నం ♦ భోజనేత్రి.

చెల్లెలా! తండ్రిగతించినను, తల్లి యెచ్చటికిఁబోయెనో యెఱుంగకుండినను, నీవు తోడికదా యని యెంతో ధైర్యముఁ బూనియుంటిని. నాతోఁ జెప్పక యెచ్చటికైన, నాకుఁ గానరాకుండ నెచ్చటికిఁ బోయితివా! లేక యేదుష్టమృగముపాలైనఁ బడితివా? అట్లుగాక యున్న "నాపై నాగ్రహించిన కేవల స్వప్నమునందో యెఱుఁగవలయు" నని తలంచి యెచ్చటనైన దాఁగియుంటివా? అయ్యో! ఎంతపిలిచినను బలుకవేమి? సోదరీ! నన్ను నావిధంబున శోధింపననవసరము లేదు. నీవు బ్రతికిన నేను బ్రతుకుదును. (ఇంచుక నడచి) ఎంతవెదకినను నా చెల్లెలు గానరాకున్నది. ఆమె నిశ్చయముగా నేక్రూరమృగంబులపాలై పోయియుండును. అక్కటా! ఆమె లేని నాకీజీవనమేల? (భగవంతు నుద్దేశించి) పరమేశ్వరా!

దీనికంతకును నీవు కారణుండవని నిన్ను నిందింపవలసియున్నది.

తే. గీ. దుష్టబుద్ధిచేతను దండ్రి ♦ మనుమ జేసి
తల్లి నాకీతి శాపీ; నను ♦ దాబుఁ గూర్చు
ముగ్గురు చెల్లెలను నరణ్య ♦ హానియాగ
నేమి జేసితో యొక్కింత ♦ యెఱుఁగఁజాలఁ
నింక నేమేమి కావింప ♦ నెంచినావొ.

తండ్రీ! నీవు పెట్టఁదలంచిన కడగండ్లకన్నిటికిని యొడిఁబట్టినాను. ఇంక నీచిత్తము ప్రాణములు పోవునంతకు నాతల నేమిసేయఁగలవు? (ఇంచుక యూరకుండి) నేనిరీతిని జాలి పుచ్చఁ గాలము హరింపఁ జింతించినందువలనఁ బ్రయోజనమేమియున్నది? చెల్లెలు బాధింకరసేనఁగాక.

మ. వరపుణ్యాంగనలైన సోదరులు నెమ్మిగ్రామమునకై ♦ భార్గిల్లు కంజాక్షి; స్తో
జరుసేనాపతి భర్త్రింగెలుచునా ♦ తిన్వాగి; తల్లుండుశ్రీలన్
ధరకేఁబాసియు నన్నుఁజూచి కోపమో ♦ దంబానన కాంత నో
తరులారా! గిరులార! కంటిరె యటన్ ♦ దారన్ సతీరత్నమున్.

(నిష్క్రమించుచున్నాడు)

రంగము:— పల్లెనాయకుని గృహము.

[ప్రవేశము—చారుమతి]

(14) పాట. సిం॥ ... రాగము ఏకతాళము.

ప॥ హాతవిధి నాల నెట్లు మాన్పుదునె చెప్పుము.

అ॥ ప॥ ఘనసుతులను బాపి సుదతి ఖిన్నగా నను గొనివచ్చెను సత్త
ద్వీపసముద్రముద్రిత భూచక్రమేలు చిత్రసేనచక్రవర్తి పట్ట
మహిషినై నన్ను నేడు పల్లెవానింటను నానాబాధలుపడవలసిన
వాయె॥ హాత॥

చారు—(తనలో) అహా! నాస్థితి యెట్లు గామారినది. సప్తద్వీపసముద్రముద్రితమహీచక్రంబుఁ బరిపాలించు రాజేంద్రునకు భార్య

రైన నేపు పల్లెవాని గృహంబున నివసించుము గతిప్పటిదిగదా. కాల
గతి తప్పినచ్చినప్పుడెవ్వరైన నేమిచేయఁగలరు?

తే. గీ. సిరులతో బాయుదురు బం ♦ ధులును [illegible]
పేద ధనికుండు ధనికుండు ♦ పేదయగును
సుమతి, కుమతిగనుఁ గుమతి ♦ సుమతియగును
కాల [illegible] వ్రాఁతను దాటఁగఁ ♦ గలరు జగతి.

నీ నాసమునకైయుఁ బడిపోయి జీవములఁబాసి యుంటినేని నాకీచింత యుండకపోవుఁగదా. [illegible] నాకీయుండును, దినయయు నేమై పోయెదా. [illegible] నా కొమారుని [illegible] వారిని జూపించి యుండుఁదా, [illegible] నా మనోరథము [illegible]. జగంబునముండి రానేల? ఆ [illegible] తెలియఁజేసి నాకేమి గదా. పిల్లల [illegible] నేను సుఖము మిమ్ము జూచుచుందునా? [illegible] భాగ్యమును నేను నోచుకొనియుంటినా? అయ్యో! నాకీయుండె [illegible]!

[పల్లెనాయకుఁడు ప్రవేశము]

పల్లె — చారుమతిఁ జూచి (తనలో) ఇదిగో! చారుమతి యిక్కడ నున్నది. [illegible] ఇట్టివాటి రవ్వం టిపిల్లల [illegible] రాజ్యాలకు గీడ్యాలకు. ఇదే మోచ్చా. ఇదే [illegible]. ఇద్యాల దీన్ని మనమూ [illegible] పాలి. నాయింటిది [illegible] యిదే (చారుమతిని సమీపించి) [illegible] ఇద్యాల మనకు ఆలోచిస్తున్నావు బెంగపెట్టుకు న్నావాయేమి, నా యింటికాడ నువు [illegible]. నువ్వొచ్చినకాడనుం చి యింటివానిమీద మనసేవటం లేదు. సూశావా! సంగతి.

చారు — (తనలో) దైవమా! యీతఁడు పలుకుమన్నాఁడు నీచకుల జాతివాఁడైనను మాయందనురాగమును తెలియక యిట్లు పలుకుచుండనోపు.

వల్లి—పిల్లా! మూర్ఛపడిపోతే. నామాటలెందుకు చెల్లకపోయినా మోసు అల్లదిగో అప్పుడు ఒడ్డు సముద్రంలోంచి లేచాడే ఆనాటి కాడినుంచి ఏమో చెప్పను. మీదిమనసునొందిపోయి చెప్పలేనా ననుకొంటున్నగాని చిన్నెప్పుడుయుకుంటున్నాను. ఏమయితే అయిం దని యిమ్మూర్ఖులతోజూడ నీచేప్పుతున్నాను. మాయింటిగి నేనుకాదూ.

చారు—హరి హరీ! ఎంతమాటంటివి!

తే. గీ. ప్రాణదాతైన యింతుల ♦ పట్టెనన
నన్నుదల్లిగానెవరు ♦ న్యాయమగు
గోరుకొనె యెట్టిదైన ♦ గుణమె వగుచు
బరిమారి పరపురుషుని ♦ బలుకునకు.

నాయినా! తెలిసెనో తెలియకనో యడిగితివి. ఈమాట వినద్దు నననంటను. నే వినలేనేను.

[పల్లెనాయకుడు, గొల్లయాగు ఎల్లి ప్రవేశింతురు.]

ఎల్లి—(తనలో) నాయనికను చెప్పి పంపితేకాని తెల్చ యేమిటి దీనితో మాట్లాడుతున్నాడు. పోయినా బొంకిరి యుందాము.

(చాటున దాగుదురు)

వల్లి—నూరు పురుషులైనా! యీమాటలు కోరికగా, నాకు తల్లి వికారాలు నేను కోపకుడుగాను నామాటలు యినకరో, మొగుడునచ్చిపోయిన నాయనకదా. బిడ్డలమాటలు విన్నతే తలియకుండా యుంటుంది. ఎందుకు సి కుక్కలత్తా. నిన్ను నేను పెండ్లాడుతాను. నా సుఖంగా ప్రాణం వచ్చును. నువ్వు నన్ను పెండ్లాడినావంటే నీపాదసాక్షిగా చెస్తాను. ఇంటిదాన్ని తగిలేస్తాను.

చారు—ఓయీ! వల్లివాడా! సముద్రంబున బడి చచ్చుటకు సిద్ధముగా నున్న నన్ను కాపాడితివని తెచ్చి యిట్లు పలుకుట భావ్య

ము కాదు. పరకాంతలనుగోరుట మహాపాపము. నీచుఁడవగుటచే దెలి యక యున్నాఁడవు ఇది. ఇఁక నన్ను ప్రశంస గట్టిపెట్టుము.

పల్లె — నేను పల్లెవాడ నని సందేహిస్తున్నావు కామోసు. మీ బ్రహ్మక్షత్రియులు, మేము క్షత్రియులము. మాంచి శాపల్లుబొ లో పోయిన సూసుకుంటే. యేమనుకొన్నావేంటి మీకేం తీసిపోం. పాప మేంటి, పుణ్యమేంటి, సచ్చింతరువాత యిదంతా యెవరు సూస్తారు. నీవు నన్ను మొగుడుగా సూసుకొంటివా నేను శాపల్లుకొని వాటి మీద వచ్చిన డబ్బులు నీ సేతులో పెడ్తాను. నామాట యిను. కాద నకు (సమీపించును)

చారు — ఛీ! ఛీ! దూరముగా నుండుము.

పల్లె — సీ సీ అంటున్నావు. మాలోడ్ని అనుకొన్నావా యేంటి? సరి. సరి. నీయందం సూశేటప్పటికి భ్రమపుట్టింది. మాకులంవోళ్ళం దరికి నేనే నాయకుడిని. నువ్వు నాకు పెళ్ళానవు అయినావంటే ఆళ్ళం తా సగులాపోళ్ళు యయుంటారు. నీకు రాణీతనంటె యెక్కువగా జరుగుతాది.

ఎల్లి — (తనలో) దీన్ని యింటికి సేరదీసిందిందుకే కామోసు. ఇది యిక్కడిని పెళ్ళాడితే నన్ను తగిలేస్తానంటున్నాడు. ఇంకా కొన్నాళ్ళీముండ యిక్కడుందంటే యీ ఇండంతపనీ శేస్తాడు. ఈముండని యిక్క డనుంచి లేవగొట్టాలి. (పల్లెనాయకుని సమీపించి) ఏంటి. దీనితో రహస్యం మాట్లాడుతుండావు. ఇది నీయబ్బవంక సుట్టమా, అమ్మవంక సుట్టమా.

పల్లె — (తనలో) ఈముండ నామాట విందా యేంటి. యింటి కొంపముంచేస్తుంది. మా గయ్యాళి. (ప్రకాశముగా) ఏంలేదే. పాపం యేడుస్తుంటె వూరుకోమని సెప్తున్నాను.

ఎల్లి — ఏంబొంకు బొంకుతావు. నాను యింటంలేదు. దీన్ని

పెండ్లాడడానికి సూస్తూండావా యేంటి? నాకంటె [illegible] సక్కాండా యేంటి? మునా కూసుతిన్న కంచాలా [illegible] దీ [illegible]. తెవొచ్చిన కాడినుంచి శాపల్డడానికి యెల్లకుండా [illegible]. ఈ [illegible] యె క్కడ దొరికిందో. సాలు సాలు [illegible] పెళ్లాడి [illegible]. [illegible] నాను సేస్తానురా! (పిపురుగట్ల బెల్లి గొట్టు మన్నది.)

పల్లె—ఇదె ఓ! మొగుడును కొ[illegible]. [illegible] సూశారు [illegible] టు నవ్వుతారు. [illegible] చేత దెబ్బలు [illegible] [illegible]. వ్రాయకుండే.

ఎల్లి—ఎక్కిరిపించేవోరి [illegible]. సిగులేని గాడిద! దీన్ని [illegible]కొని నన్ను తగిలేద్దామని సూస్తున్నావా! (పాలు కొట్ట మన్నది.)

చారు—(ఎల్లినిజూచి) ఆహా దానా! [illegible] యాలింపుము. పతిసంగొట్టుటగాని దూషించుటగాని సలుపదగదు. నీ వట్టి సాహసంబును బూనకుము. (చేయి పట్టుకొనును)

ఎల్లి—(చేయి విడిపించుకొని) యిదెక్కడి సెంగ్య [illegible]డానికి డి. వదలరా [illegible]. నువ్వాడిని కట్టుకొని నా కాపురం[illegible] [illegible] కుల సూస్తుండా [illegible]యేంటి? యిక్కడినుంచి [illegible] [illegible] వాళ్ళచేత సెప్పుదెబ్బలు కొట్టిస్తాను. [illegible]. (గా[illegible] [illegible]

చారు—(తనలో) [illegible]! [illegible]చేత [illegible] [illegible] బోంమచుంటిని.

ఎల్లి—(పల్లెనాయకుని జూచి) ఇక [illegible]

పల్లె— ఛీ! ముండా నువ్వు నాకక్కర లే[illegible]

ఎల్లి—నేనక్కర లేదా. ముయ్యాల [illegible] స్తాను కాళ్ళిరగేస్తాను.

పల్లె—ఈముండ అల్లరిచేస్తుంది [illegible] రేత్రికాడ గొంతుక్కాయ పిసికేసేరక [illegible] లుకోవాలి లేకపోతే లెగిసిపోతుంది.

[illegible] (నిష్క్రమింతురు.)

[illegible] అందు [illegible]

[illegible]ము. [illegible]

ఎల్లగయినా [illegible]

(నిష్క్రమించును)

జరిగితో బహుమానపడుట సుస్తరముకదా (అటునిటుజూచి) ఏమిదీ! వేట గాండ్రింగను నన్నుఁ గలుసుకొనలేకయుండిరి.

రాము—(తారనుచూచి) ప్రాణికే యేడుస్తావెందుకు. శుభంగా మీను నిన్ను దేవతను బలిస్తామంటే యేడుపేంటి. సంతోషంగా వుండి దేవుడికి మొక్కుకో.

తార—(లోపల) అయ్యో! ఈక్రూరులు నిర్దయులు బూని, నన్ను హింసింపుచున్నారు. నేఁడెన్ని నాకిష్టములు గల్గెకున్నను. తల్లిదండ్రుల వినవారలిలినను చింతగూడ యగుచుగంటిని. నన్ను నీవు చంపుచుండిరని నేను విచారింపనుగాని, నాభాగ్యదేవతయైన నాయన్న నన్నుఁగూర్చి యేమికష్టములు పాలగుచుండెనోయని మాత్రము దుఃఖించెదను (సోదరునుద్దేశించి) అన్నయ్యా! నేఁడు నన్నుఁ జంపుట నిశ్చయము. కావున,

తే. గీ. తండ్రి పినతండ్రి చేసిన ♦ ద్రోహమెంచక
నన్ను నీదారి చెరఁబట్టకో ♦ యుడిగె; ముగ్ధ
చెల్లెలికి శిక్ష యనెనంచుఁ ♦ జిత్తమందు
దలచి, ప్రాణముల్ పీడంగ ♦ వలదు సుమ్ము.

రాము—(తారనుజూచి) నువ్వు భగవంతుణ్ణి వేడుకోవడం అయిందా?

జంగా—(లోపల) ఈప్రాంతమున మనుజులమాటలు వినవచ్చుచున్నవి. ఈసమయమున నెవ్వరైన నుండిరికాబోలు. (ఇంచుక నడచి) ఇదిగో నిచ్చట నిర్మలమైనయుట్టు నొక్క దేవాలయముండున్నది.

భీము—పిల్లా! కొంచెంగా గానివ్వాలి.

(15) పాట. పీలురాగము - ఏకతాళము.

ప॥ గౌరీ అంబా గౌరీ కరుణాభరణీ త్రిజగజ్జననీ బ్రోవుము యీతరినీ

అ॥ ప॥ క్రూరులు నాయెడ నేఁడీ ఘోరకృత్యమొనరింపనుండెర్ నీవలెవ్వరు దిక్కురమ్మా। నివెయుంగవా. దిక్కులేని నన్ను యనాథ ॥ గౌరీ॥

తార—(తనలో) అక్కటా! వీరు నన్ను జంపుటకుఁ దొందర పడుచున్నారు. హా పరమేశ్వరా! నన్నిప్పుడు వీరి బారినుండి రక్షించు వారెవ్వరు? ఈనిర్జనారణ్యంబున నాయేడుపు నాలించువారెవరు?

సీ. అనుజన్ముఁడే కూర్మిఁ ♦ గాచును మాతండ్రి
మనుమాడి; యూహైన ♦ జననిమొదల
ఘోరబుద్ధినిఁబూన ♦ గూడి భయమున మా
జనని యేదారినో ♦ చనియె, నంత
నైన నైపక నన్ను ♦ నాయగ్రజునిఁ జంప
గానకంపగాఁ గి ♦ కరుల వేసె
బ్రికుకు తెరువుఁగాంచి ♦ వచ్చుచును దారి
దారిలోపల నేను ♦ దాహబాధఁ
సందాగ జలముల ♦ వగసి తెచ్చుటకునై
నాయన్న యొకచోట ♦ నన్నువిడి

తే. గీ. యరిగె, భీకరారణ్యంబు ♦ నాకు మన
నన్ను వంచించి కిగల ♦ న్యాయగ...
దేవికి బలిసేయఁగాఁ ♦ దెచ్చినారు
చిత్తమందున భీతి ♦ ... నన్ను
... గాచు ప ♦ ...
...రైన ... ♦ ...

జయ—(తనలో) ఎవ్వరో ... స్త్రీ కిరాతులచేఁజిక్కి యీ యాలయంబున విలపించుచున్నట్లున్నది. ...ము రక్షించెదనుగాక.

(బిగ్గరగా)

చ. మనమునఁ భీతిఁజెంద కను ♦ ...నము లేకయు వచ్చుచుంటి; నో
వనజదళాక్షి నిన్నుఁ బలు ♦ ...తల పాలొనరింపనున్న గు

ర్జనుల వధించి గాంచెదరు ♦ శౌర్యపరాక్రమవృత్తు లేర్పడన్
జనపతియైన వాఁడెపుడు ♦ సాకిన లేఁగ దీనంగొకముల్.

(అని గుహలోఁ బ్రవేశించి దాఁగిలవలయును)

పంచచామరము.

ఆ కిరాతు లేల [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
బిరాన [illegible] ♦ [illegible] మూఁగా
కరాంచెచేత [illegible] నేఁడు [illegible].

([illegible])

భీమ—[illegible]

కాలికి ౨. [illegible] ([illegible])

[illegible]—[illegible]! [illegible]?

([illegible])

తార—(తనలో) [illegible]? నాయెడలఁ గరు
ణాబూని [illegible]. ([illegible]) [illegible] కిరాతులను
వధించి [illegible].

జయ—[illegible] ముని! [illegible] దలంచిన
యాకిరాతులు [illegible].

తార—[illegible] బూని
నన్ను [illegible] వెళ్ళరాక మెలఁగ
వచ్చునా?

జయ—[illegible]! ఇచ్చోఁ గనతిదూరంబున నున్న
కల్యాణపురంబున బాలించు [illegible] సేయుచుండు నృపాలుండను. నేమృగ
యావ్యాజంబున నిచ్చోటికరుదెంచి, [illegible] బాలించి
నిన్ను రక్షింపఁదలంచి వచ్చి [illegible].

తార —

చ. జనపతివరశేఖరా! గుణసముద్రము! సర్వసహాంబుజా! మాపదన్
మునిగితమించు సరిదృష్టము ♦ బోరనాగిరేఁ బరువుదించి నేనిలన్ ♦
దునిమిముదంబుగాఁ గూర్చితి ♦ నృప విపుత్రిపుమాటలు నీవియుగా
బోనరపరచాల, నేనిప్పు డరి ♦ పృథ్వీపాలించగు భక్తిమెయిఁ గన్గొనన్.

జయ — కన్యామణీ! నీయుదంతమే మెట్లుగాఁ బడినది?

తార — ప్రాణదాతా! నిజము తెలుపఁగలదాననా! నేను పాండ్య దేశ నృపాలుండగు చిత్రసేనుని పుత్రికను. నాకుఁ బినతండ్రియగు దుష్టబుద్ధి మాతండ్రిప్రాణములఁ గపటోపాయంబున వధించి, మాతల్లిని చెఱఁబట్టి నాకు నాయన్నకు యెత్తుకొనిపోయెను. నన్ను, మాయన్నయగు నన్నుగూడ నరణ్యంబునకుఁ బంపు, మేమాతని చేతఁజిక్కక ప్రాణంబులఁ దక్కించుకొని వచ్చుచుండ, దారిఁ జీకటిపడు నాకుఁ దప్పిము నాయన్న జొండు జలంబులఁ గొని వచ్చుటకుఁ బోవ, నన్ను చోరులు వంచించి యిట్లు గొనివచ్చిరి. (ఏడ్చుచు యున్నది) భూపాలా! బ్రదికియున్నం దువలన బ్రయోజన మేమియున్నది? తండ్రియం గతించెను. తల్లిజాడలు తెలియవు. మా యన్న మధ్యమున దగ్గఱి విడిచితిని. మనస్సును నొంతరాయిగాఁ జేసికొని యున్నను, ప్రాణములపై తీపిమాత్రము పోవకయున్నది. (కన్నీరు విడుచుచున్నది)

జయ — తల్లీ! నీవు చింతింపవలదు. మీరు నాకు బంధుకోటి లోనివారు.

తే. గీ. కాలమొకరీతి నెవ్వారు ♦ గడుపఁగలరు
ధరణియందున నీనుమాల ♦ తలఁప మమ్మ
రాజ్యమునుఁ బీడి పాండు పు ♦ త్రులు లరణ్య
మందు వసియింప లేరె దా ♦ యలకతమున.

తల్లీ! నీవు నన్నన్యునిగా భావింపవలదు. నీవు మాగృహంబున నుండుము. నాపుత్రిక యొకటియును నీవొకటియునుఁ గాదు మీవారిజాడల నరయుటకై తగువారిని నియోగించెదను. నీవు సంతాపమొందవలదు.

తార—మహాత్మా! నీవే నాకుఁ దండ్రివంటివాడవు.

జయ—అమ్మా! నీవేమియు భయంబువలదు. రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

ఇది తృతీయాంకము.





సంగీత కనకతార.

చతుర్థాంకము.

రంగము:—అరణ్యప్రదేశము.

(ప్రవేశము—చారుమతి.)

చారు.—(తనలో) హా! భగవంతా! నరేశ్వరుని యొక్క [illegible] పాలు జేసితివి! ఆహా! శ్రీమాతులగారగు [illegible] బ్రాహ్మణ గృహంబునందు కూడ [illegible] ! [illegible] బడినది గదా. [illegible] జేసెనన. [illegible] తారా [illegible] ని, [illegible] నా? (కొంచెము [illegible]) [illegible]! [illegible] ? [illegible] బుద్ధిచేత [illegible] బడకేదని మాలిన్యము నాకు [illegible] గుచున్నది. అమ్మాయీ! తారా!

తే. గీ. చెలియ [illegible] ♦ [illegible]
భవ్యసౌధంబులం [illegible] ♦ [illegible]
కానవా [illegible] ♦ [illegible]
జెం [illegible] యాచును ♦ [illegible].

సీత [illegible] సంతోష
ముగ [illegible] చును. అయ్యో! [illegible] సంతోష [illegible]?

ఉ. ఎక్కడి [illegible] ♦ [illegible] వేచుచున్
మిక్కిలి [illegible] ♦ [illegible]; [illegible]

బాల్యమునుండి యుప్పాడట ♦ బోతివి; తండ్రిగతించెనందు నీ
వక్కటా! ప్రాణముల్ విడిచి ♦ యున్నను బాయకయుండువేకదా.

నీయగ్రజుండు నీసముద్దనే యున్నచో నీకెట్టి యిక్కట్టులును రాకయుండునని నాకు ధైర్యమున్నది. (నడచుచు) అక్కటా! ఎండవేడిమి యతితీక్ష్ణముగ నున్నది. నడుచుటకు శక్తిలేక యున్నది. (భగవతుని యుద్దేశించి) హా పరమేశ్వరా!

ఉ. ఎంతదురంతచింత ఘటి ♦ యిల్లగ జేయగజాలితీవు; కు
లాంతిమునందు దొల్తెకిలు ♦ తదయుగోల్పోగ నెప్పునట్ల వన
ప్రాంతము జేర్చి యాకరిశ ♦ బాధలుబెట్టుచు నున్నవాడ వా
యంతముసేయగాదె, మది ♦ యందు గృపజ్వహించి దైవమా.

ఇట్టి యిక్కట్లు గల్పించి బాధించుటకన్న నన్నొక్కసారిగా జంపివేసి నచో బాగుండకుండునుగదా? వెళ్లిదాన్నై నేనిట్లు వెదుకొంటునుగాని, సి వల్లల గొనగాతురు. పూర్వజన్మంబున నేదుష్కృతులను జేసితినో పిల్లలను జూచి సహింపలేకయుంటినో యిట్టి పాపఫలమ్మనుభవింపవలయును గదా!

[[illegible] పెద్ద [illegible]]

చారు---(వెన్కకు దిరిగి) ఇదిగో! ఎటులిలు [illegible] వచ్చుచున్నది. [illegible] సత్వ [illegible] (భయపడుచు) అదిగో! వ్యాఘ్రింబొకటి యట్టహాసంబుసేయుచు నావెనకే వచ్చుచున్నది [illegible] ప్రత్యాహారాల నగుచును అదిగో! అదిగో! అది నన్ను సమీపించుచున్నది.

[తెరలో]

ఓసీ! సేవకా! ఆవ్యాఘ్రింబొక్క పైకురుకజూచుచున్నది. శీఘ్రంబుగా బాణమింటు దెమ్ము. దాని జంపి యూయుబలకు రక్షించెదను.

చారు—అతఁడెవ్వఁడో గదా!

(తెరలో ధ్వని)

చారు—అమయ్యో! శాణాబు తగిలి నేలంబడుచు నావ్యా ఘ్రింబు యరణ్యమంతయుఁ బ్రతిధ్వనులిచ్చున ట్లఱచినది. అయ్యో! పులిం గాంచి ప్రణాళ్యెక్కినదే నన్ను గాచినారు.

[సుమతి ప్రవేశించును.]

చారు—(సుమతిం గాంచి) సుభాగ్యవతీ! సాహసోపాయ రాలవై దిక్కుమాలినదానవై. అనేక శ్రీమంతు రాలవై యుండియు, విధవశంబున నరణ్యంబులందెడిదాపుఱసుములు బసుమున్న వాయు సంగ్రహముగాచి యావ్యాఘ్రంబువలన నాప్రాణముకాపాడుచుండ నీ వేల సుసుమూడితివి? నా వ్యాఘ్రంబుచే వధింపఁబడి యుంటినేని నాకష్టములన్నియుఁ దక్కియుండును గదా?

సుమ—అయ్యో! యేలమాటాడితివి?

తే. గీ. ఆపదానవ్వ నైకి ♦ న్యాసునొసఁగి
యడుగుదోచుచు నుండఁగ ♦ కరపు; సుతుల
గన్న నేను జూచుచుండఁ ♦ గలదె; యంత
పాపించుచును నిదేత ♦ భావనులు.

ఆపదఁబొందువారినిఁ జేతనైనంత వరకు రక్షింపవలయును గదా? (ఇంచుకయాలోచించి) కాంతాకాకస్మి సుఖంబులు కావటకుం డల వంటివి. కొన్నాళ్లు చీకటియు గొన్నాళ్లు వెన్నెలయు నుండును గదా. అట్లే కష్టసుఖములుగూడ ప్రతివాడును ననుభవింపవలసియు న్నది. కష్టము వచ్చినపుడు దుఃఖంబును, సుఖముగలిగి నప్పుడానంద మును బొందుట లోకసామాన్యమైన సంగతియే.

చారు—అందఱికష్టము నందిన్నాకు నేననుభవించినది.

సుమ—సాధ్వీమణీ! నీకు కంటె ఎక్కువ కష్టము మహారాజునకు

భార్యవనియు, నిరవధికధనసంపత్తు చేత నెగడినదానవనియు, దోచుచున్నది. నీయుదంతం బిసుమంత యెఱుంగఁదగునేని యెఱింగింపఁ గోరెదను.

చారు—అయ్యో! నాబ్రతుకొక దుఃఖనాటకము వంటిది. భర్తగతించినాఁడు కుమారితయు. గుణగానుఁడును నెక్కడో తెలియదయ్యెను. ఇంతకన్నను దుర్భరమగు కష్టమేమి కావలయును?

సుమ—తల్లీ! నిన్నుఁజూచిన నాకు మిగులజాలి కలుగుచున్నది. నేనీసమీపంబున నున్న రామనగరంబు నివసించుచున్నాఁడ. నీవు నాయెడలనుగ్రహవహించి నాగృహంబునకు విచ్చేయుము. నీవచ్చట నీ యిష్టవచ్చినన్ని దినంబు లుండవచ్చును. నాకుఁదల్లిలేదు. నిన్ను నేను మాతృభావంబున నాదరించెదనని విశ్వసింపుము.

చారు—(తనలో) ఈసమయంబున నీదినము మేలుగానేయున్నది. నెమ్మదిగా నీతనిగృహంబున కరిగిన తరువాత నాబిడ్డలజాడ నితనిచే దీయించెదఁగాక. ఈతఁడు పుణ్యమతి యని తోచుచున్నది (ప్రకాశముగా) నాయనా! నీనామము తెలియవచ్చునా?

సుమ—సుమతియందురు.

చారు—నీవు నిశ్చయముగా నన్వర్థనామధేయుఁడవు. నీవు నాయెడలఁజూపిన యనుగ్రహమునకు నీకు నేనేమి వందనములు లర్పించుచున్నాను ప్రాణదాతా! నీయుపకృతినెప్పుడు మఱువఁగానేరను. నాయందనుగ్రహముంచి నాబిడ్డలజాడ నరయు భారము నీభుజస్కంధమున నందు వహింపఁ గోరెదను.

సుమ—తల్లీ! నీవేమియు భయమునందవలదు, రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు.)



రంగము:—[రామనగరంబున; సుమతిమందిరమునఁ
కమల ప్రవేశించును.]

కమ—(ప్రవేశించి) సవతి[illegible] గాపురము సేయుట మిగుల క
ష్టముగదా! ఈ "సుందరి" [illegible] దర్యవతియని
యు మగనిని, ధనవశము జేసికొని యున్నను మిగుల గర్వపుము
న్నది. ఇంతకును నా [illegible] వచ్చినచో
పలకరించు [illegible] నా?
ఆమె [illegible] నాసా[illegible]
[illegible] ! [illegible] యునవ
లెను. నా[illegible] కోరవలెను.

[చారుమతి.]

చారు—[illegible] నాధగారు
చున్నారు. [illegible] సుమతి [illegible] పూర్తి
గుణము కలదియై యున్నది. ఆమె చిత్తము ననుసరించి నేను
బ్రవర్తింపుచునే యుంటిని. ([illegible]) ఇదిగో! కమల యిచ్చట
నున్నది. (సమీపించి) అమ్మా! కమలా! దీర్ఘాలోచనతత్పరవై
యుంటివేమి?

కమ—([illegible]) [illegible] ! [illegible] రాల
వు; రాజాధి[illegible] ? నే
మన్న సామాన్యము[illegible] కాపురము
సేయుదు. తల్లీ! ఉన్నదానియందు [illegible] చేయుచుందును. ని
న్ను నాప్రాణంబులతో సమానంబుగఁజూచు కొందునేగాని నీచేత సా
ధ్యమగు నంతవఱకెట్టి కార్యంబులును సేయింపను.

చారు—తల్లీ! కమలా! మీరు నాకుఁ జేయుచున్న యాదరంబు
నాదుఃఖంబును గూడ మఱపించుచున్నది. నేను మీకు మిగులకృ[illegible]

కలుగఁజేయుచుంటిరిగదా యని మాత్రము విచారింపుచుంటిని.

కను—అమ్మా! చారుమతీ! నీవు మాగృహంబునకు వచ్చిన నాటనుండియు, నాకుమారుండగు నానందుడు నన్ను మరచి యున్నాడు. నీవేతల్లివలెను నొక్కనిమిషమును నెడబాయక యున్నావు. నీవేమి కష్టములనొందుచుంటివో యని నేను సందియంబందుచు చున్నాను.

చారు—తల్లీ! నాకు వసుకష్టమేమియును లేదు. మీబాలుని ముద్దుముచ్చటలుజూచుచున్న నాకు సౌఖ్యముకాద నశింపుచున్నది.

[ఆనందుడు—ప్రవేశము.]

కను—ఆనందా! ఇటురమ్ము.

ఆనం—(చారుమతినిజూచి) చారుమతీ! నువ్వెవ్వక్కడికి వెళ్ళావు? నీకోసం అదంతా తిరిగితిరిగొచ్చాను. పిన్నమ్మయింటికి వెళ్ళావేమో యని అక్కడికి వెళ్ళాను.

చారు—నాయనా! మీయమ్మగారితో మాట్లాడుచు నిచ్చటనున్నాను (తనలో) ఎట్టి సంతాపంబున నున్నను పసిబిడ్డలమాటలు విన్నంతనేయదిపోవునుగదా! నాబిడ్డలను జూచు భాగ్యంబునాకు మరలయబ్బదోకదా!

కను—(ఆనందునిజూచి) కుమారా? పిన్నమ్మగారి దగ్గఱకేల యరిగితివి?

ఆనం—మన చారుమతి వుందేమోఅనుకొని.

కను—ఇఁకెప్పుడునట్లు వెళ్ళకుము. ఆమెకుమనయందిష్టము లేనప్పుడేల పోవుచుండవలయును. (చారుమతినిజూచి) చారుమతీ! మామాసపత్నులపోరిక జూచుచుంటివా!

చారు—ఇది సపత్నులున్న ప్రతిచోటున నున్నదే?

కను—ఆసూదరితనకు జనియింప కుండుట తనపురాకృతపాప

రబ్ధమని తలంపవలయును గాని, నాకుఁ గుమారుండుదయించెనని యసూయఁజెందియున్నందువలనఁ బ్రయోజనంబేమి యున్నది?

తే. గీ. కొండెముల నెన్నియో నన్నుఁ ♦ గూర్చి పతికి
జెప్పుచుండును; నన్నుపే ♦ క్షించినంత
మండిపడుచుండు నామీద ♦ మగువ; దాని
తోడ నేరీతినాకొనఁ ♦ గూడుఁబొత్తు.

ఇంతకును నానాథుండు నాకిచ్చిన చనువుంబట్టి గర్వాంధకారపరిమత్తహృదయయై యున్నది. నీవయినను నామె యెద్ద జాగరూకురాలవయి మెలంగుచుండుటయే మంచిదని నాయభిప్రాయము.

చారు—నేనును నామె కనుగుణంబుగనే వర్తించుచున్నాను. కోపస్వభావయగు నామె యప్పుడప్పుడు నన్ను కారణముగ నాగ్రహించుచుండును. కాని నేనది మనంబునఁ బెంగబెట్టుకొనకుండఁ గాలక్షేపము జేయుచుంటిని.

కమ—అమ్మా! నేడు నాభర్త యిచ్చటకు వచ్చునేని నీబిడ్డల విషయమై జాడల దీయుటకు దగు బ్రయత్నము సేయుమని చెప్పెదను.

చారు—సాధ్యమగు నంతవఱకు నుపకారము జేయదాన నని యేయూహింపుము. రమ్మా.

(నిష్క్రమింతురు.)

రంగము:—[సుందరిగృహ సమీపమున చారుమతి యానందుని నెత్తుకొని ప్రవేశించును.]

చారు—నేనీగృహంబున బ్రవేశించినది మొదలీబాలుండునన్నొక్క నిముషమైన విడువకయున్నాఁడు.

ఆనం—చారుమతి! మనం తోటలోకి వెళ్ళిపువ్వులుకోసుకుందాము రావా?

చారు—నాయనా! ఇప్పుడు మనము వనమునకుఁ బోయితి మేని మీయమ్మ యాగ్రహించును.

[సుందరీగృహద్వారము దగ్గఱఁ బ్రవేశము.]

సుందరి—ఏమి! చారుమతీ! ప్రొద్దుట మొదలుకొని సాయంత్రమువఱకును గూడ నిర్మలగారి గృహంబుననే యుండవలయునా? ఒక్కసారియైనను నిక్కడకు రాఁగూడదా? నేనంత పాపిష్ఠురాలనా యేమిటి?

చారు—అమ్మా! ఎంతమాటయంటివి! నాకామె యొకటియు సెలవొసఁగియునా? విధవనైనంబున భర్తగారలుపోఁగు, బిడ్డలంగాసి నేనీ గతిం జేరితిని. ఎన్నడును వారిపిన్నను నెఱుఁగనన్నను ననునేమో యెటులుం గని దానను, అట్టియెడల నిప్పటికిఁబొట్టపోసికొనుచుంటిని. అంతకంటె మహాదియుఁ గారణములేదు.

సుంద— పేదను బీదతనమునుండి భాగ్యదశకు రావచ్చును గాని, భాగ్యవంతులు దరిద్రులై మెలఁగుట బహుకష్టము. అయినను నీవు నాయొద్ద నట్టి సంశయంబును బొందనవసరములేదు.

చారు—నేను మీగృహంబు నుండుట స్వంతగృహంబున నున్నట్లు భావించుచుంటిని.

సుంద—ఈ యానందముఁ జెప్పుటకు నిచ్చోట దిగనేదిగదు. (కుమారునిఁ జూచి) ఆనందా! నే నెత్తుకొందును. ఇటురమ్మా. (చేయి జాపుచున్నది.)

చారు—వెళ్ళుము. మీపిన్నమ్మ పిలుచుచున్నది.

ఆనం—(వెళ్ళక యూరకుండును)

సుంద—నాయనా! మీయమ్మ నాదగ్గఱకు వెళ్ళవద్దని చెప్పినాయేమి? రమ్మా. నీకేమియు భయములేదు. (బలవంతమున నెత్తుకొనును.)

చారు—అమ్మా! ఇంక పోవలయును. కమల కూఁతానికై కేకలువేయుచున్నను.

సుంద—ఇంతలోఁ గొందర యేమున్నది. నాయొద్ద నుండినని చెప్పినచోఁ గమల నిన్ను శిక్షించునాయేమి? (ప్రక్కఁజూచి) నర్మదా! నర్మదా! (అని కేకలువేయును.)

నర్మద—(ప్రవేశించి) అమ్మా! ఏమిసెలవు?

సుంద—ఏమియునులేదు. నదియొడ్డున మీఁద తోఁటలో పండ్లున్నవి. అవన్నియు నీవకుఁ దెచ్చియిమ్ము

నర్మ—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) ఇవిగో. (ఒక గెల పండ్లనిచ్చును.)

సుంద—ఓబ్బే! పండ్లు మగ్గిపోయినవి. ఇంత తొక్కుడున్నవి? పోనిలే. నేను వచ్చుచున్నాను. (చారుమతిఁజూచి) చారుమతీ! లోపలికిరమ్ము. (అందఱును నిష్క్రమింతురు.)

రంగము:—[కమలగృహంబున నొంటిగాఁ జారుమతి ప్రవేశము.]

చారు—(తనలో) హా! పరమేశ్వరా! నన్నిన్నివిధములఁ గష్టములఁ బెట్టఁదలంచితివో గదా!

చ. పతిగతి నొందగామిగుల ♦ వంతలపాలగు; నీసియున్న నా
సుతుసుతలన్ జగంబునను ♦ జూచెడిభాగ్యము లేకయున్న; నీ
గతిజనుఁదెంచి యుచ్చటను ♦ కాలమువెళ్లఁగఁ జేయుచుండ; నీ
వెతఁగలుగంగఁ జేసితివె ♦ సృష్టిని నిందనుఁ గూర్చితివేకదా.

అయ్యో! నేనేమని శోకింతును. యానందనకే సమయంబునందో సవతితల్లియగు సుందరి యేసమయంబునందో విషముబెట్టి యానేరము నాపైఁబెట్టినది. సుమతియు, గమలయు నియ్యది నావలన జరిగినదే యని దూషించుచున్నారు. (సుందరి నుద్దేశించి) సుందరీ! నీకెంత

ద్రోహకార్య మొనర్చితివి? నేనేమి నీకపకారం మాచరించితిని! యీ నింద నాపై నేలమోపితివి?

తే. గీ. సంతు లేకున్న నా భగ ♦ వంతుఁగూర్చి
వేడుకొనినైన; లేకున్నఁ ♦ బృథ్వీసురుల
దానముల దన్పి యైనను ♦ ధరణియందు
గాంచవలెఁగాక యీరీతి ♦ కలుషమతిని
సవతిబిడ్డకు విషమిడి ♦ చంపనగునె.

ఈ దుర్యశబంది బ్రదుకుటకన్న మరణించుటయే మంచిదికదా. అట్లొనర్చితినేని నాకేకష్టములును లేకయుండును ఇన్నదినంబుల నుండియు జారుమతి మహాసాధ్వి యనియు, సుగుణముల పేటియనియు బలుకుచున్న సుమతీ చారుమతులే యిప్పుడు నన్ను మహాక్రూరురాలుగ భావించి దూషింపుచున్నారు. నేనేమని చెప్పినను నామాట నమ్మరు. ఇందలి సత్యాసత్యంబులు వారికి వెల్లడించువారెవరు! మహారాజాధిరాజునకు భార్యనైన నేనెట్లు దుర్యశంబు పాలగుచుంటిని.

(తెరలో)

హా! కుమారా! మమ్ముల విడిచిపోయితివా! మాకింక నేమిదిక్కు?

చారు—(తనలో, సుమతియు, కమలయు దనయునింగూర్చి శోకింపుచు నిట్లు వచ్చుచున్నారు.

[సుమతి, కమల ప్రవేసించుచున్నారు.]

సుమ—(చారుమతినిఁజూచి) హా! చారుమతీ! నీవెంతదుష్కార్యంబాచరించితివి? ఇక్కుమారునకు విషంబిడుటకు నీకుఁజేతు లెట్లాడెను. పసిబాలుండగు వీడు నీకేమి యపకారంబాచరించినాఁడు. నేనొనర్చిన మేలున కియ్యది ప్రత్యుపకారమా?

తే. గీ. అడవియందునఁ బులివాతఁ ♦ బడగనున్న
తరుణిని నిన్నురక్షించి, చి ♦ తంబునందుఁ

కరుణవహించి; ప్రేమతోఁ ♦ గన్నబిడ్డ
పగిది వీక్షింపుచున్నాఁడఁ ♦ బాపచిత్త.

భూపాలసతివైన నీవు విధివశంబున నిట్లయితివి కదాయని తలంచి నీకే విధమగు కొఱంతయు గలుగకుండ నాగృహంబున నిన్ను సాకు చున్నందులకు, "దిన్నయింట వాసంబు నెన్ను పగది" నాకుమారుని పాలిటికి మృత్యుదేవతవైతివి? అయ్యో! ఎవ్వరైనను జూచినంతనే యిబ్బాలుని ముద్దుఁగొందురే. అట్టియెడల నీతని జంపుటకు నీకుఁజిత్త మెట్లు సమ్మతించినది?

కమ—సురాత్మురాలా! బిడ్డలగన్నదానవగు నీవు పుత్రివా త్సల్యమన నెట్టిదో యెఱింగియుండియు నిట్టి దారుణకృత్యంబుఁ జేసితివి? దీనివలన నీవందులాభమేమున్నది? నీబిడ్డలు నీకుఁ గనబడకుండిరని నీవెంతగాఁ బరితపించుచుంటివి? అట్లే యొరులుగూడ చింతింతురని నీకుఁ దెలియదా? కులవిస్తారకుండైన పుత్రుంజంపి నాకు గర్భశోకం బుగలిగించితివికదా? (కుమారునుద్దేశించి) హా! తనయా! చరణంబు లనున్న గజ్జలు ఘల్లుఘల్లనిమ్రోయ, నెత్తుకొమ్మని పరుగుపరుగునవ చ్చి నన్నుఁ గౌఁగలించుకొనినప్పుడు నిన్నెత్తుకొని ముద్దాడు భాగ్యం బంతరించినది. చిలుకలకుం బలుకులనేర్పు నీముద్దుపలుకువిని యానం దించు సంతోషం బడుగంటినది. తుమ్మెదఱెక్కలవంటి నీశిరోజంబు లకు సంపఁగినూనెరాసి పువ్వుకొరిక నశించినది. అక్కటా నిన్నిపా పాత్మురాలగు చారుమతి వధించి తనపొట్ట పెట్టుకొనినది.

సుమ—మానినీమణీ! మన మరణాంతంబు నన కిన్ని నిళ్ళ చుక్కలు పోయునని యెవ్వనిపై నాసపడియుంటిమో, యట్టికుమా రుని మ్రింగి మారుమాటాడక నిలచియున్న యీ చారుమతిం జూచి నచోఁ బంచమహాపాతకంబులును సంభవించును.

చారు—పుణ్యమూర్తులయిన యోాదంపతులారా? ఏలమీారీ తినన్ను దూషించెదరు ?

తే. గీ. నిజము, దైవమెఱుంగును ♦ నీరుపల్ల
మెఱుగు; బాలుఁ జంపితినంచు ♦ నిట్లునన్ను
సత్యమరయక దూషింపఁ ♦ జనునెమీకు
నఖిలసాక్షియైనట్టి యా ♦ హరుఁడులేఁడె.

పతి గతియించె. బిడ్డలజాడయా దెలియకుండెను. దిక్కులేనిదాననగు నన్ను మీారు రక్షింపుచుండిరి. బిడ్డలఁగన్నదాననగు నేను పుత్రప్రేమలతను నాహృదయంబునుండి గోసివేసి నాచేతులారఁ బెంచుచున్న మీాకుమారుని జంపుదునా? మీారు నాయందుఁ గృపవహించి సత్యమునారయుఁడు. (తెరలో)

మృతిఁజెందినాఁడని తలంచిన మనయానందుఁడు వైద్యుఁడుపోసినయౌషధంబుచేత విషంబు గ్రక్కియించుక కన్నుఁదెఱచినాఁడు.

సుమ—ఏమీా! కుమారుఁడు విషంబుగ్రక్కి కన్ను తెఱచినాఁడా! ఏమీా! మాభాగ్యము? (కమలనుజూచి) సతీ! ముందుగా గుమారునియొద్దకరుగుదము. ఈపాపాత్మురాలింగూర్చి యావల విచారింతము (కమలతో నిష్క్రమింతురు.)

చారు—(దైవంబునుద్దేశించి) హా! పరమేశ్వరా! ఎట్లయినను నాకుమారుఁడు బ్రతుకునట్లు చేసినాకీయపవాదఁబాపుము. నీవుతప్ప నాకెవ్వరును దిక్కులేరు.

[రాజభటులు ప్రవేశింతురు.]

రాజ—(చారుమతింజూచి) నీవేనా! సుమతి కుమారునకు విషముపెట్టినదానవు. పదపద. రాజుగారి సముఖమునకు—

చారు—హా! ఇదియేమిగతి?

(రాజభటులు చారుమతిని గొనిపోవుచున్నారు).



రంగము; రాజసభా మందిరము ముందు:—

[కామపాలుఁడను సేవకుఁడు ప్రవేశించును.]

కామ—(తనలో) ఎక్కడనిచ్చి తాగడానికి ఋణంవుందో యెవ్వరికీ తెలియదుకదా? ఈ కనకవర్మ యెక్కడివాఁడో ఇక్కడకు నిరుపేదలాగునవచ్చి ఈరాష్ట్రానికి రాజైనాఁడు. అయితేనేంగాక బహు ధర్మంగా పరిపాలిస్తున్నాఁడు. బుద్ధిమంతుఁడు. తగాదాలు విచారించ డంలో మంచి నేర్పువుంది. (ఇంచుకయూరకుండి) ఆన్నా! మఱచిపో యినాను. రాజుగారు యీవాళ పెందరికాళె సభచేస్తారు కాబట్టి ఆసనాలన్నీ సిద్ధం చేయాలి. ఒక అడమనిషి రామనగరంలో చిన్న సుమతి కొడుకుకు విషం పెట్టిందట. కుర్రాడుమాత్రం బ్రతికినాడట. ఆ తగాదా రాజుగారు యీవాళ విచారిస్తారు. అందరూ వస్తారు.

(ఆసనములన్నియు వాటివాటి స్థానంబులయందుఁ బెట్టుచున్నాఁడు.)

(కనకసేనుఁడు మంత్రియగు సునందుఁడును యాసీనులగుచున్నారు.)

(16) పాట. కన్నడరాగము - ఉప్పు - ఏకతాళము.

ప॥ సచివాసునందనా యేమనందు నాహ్లాదము యీదినంబున.

అ॥ ప॥ విచిత్రగతి జరియించుచున్నది ఈదోషారోపణవిన్నది మొద లేమిహేతువో కుడికన్నదగుచు నామనంబు నాహ్లాదమునఁ

బడె॥ సచి॥

కన—మంత్రీ! సునందా! ఈదోషారోపణ మిగుల విచిత్ర ముగా నున్నది. ఆసుమతి గృహంబున నున్న యా స్త్రీయాతని కుమా రునకు విషంబిడునంతటి యవసరం బేమివచ్చినది?

సునం—రాజేంద్రా! ఇయ్యది నాకుఁగూడ నద్భుతము గలు గఁజేయుచున్నది. విచారణ యెత్తుకొననఁగాని ఇందలి సత్యా సత్యా బులు బయలుపడవు.

కన—సచివాగ్రణీ? ఆసుమతికి నిరువురుభార్యలు కలరని వినియున్నాఁడ; రెండవ భార్యనుగూడ రావలయునని యాజ్ఞాపత్రికఁ బంపియుంటివికదా?

సునం—పంపియుంటిని.

కన—(సేవకునిఁజూచి) సేవకా! ఫిర్యాది యగు సుమతి వచ్చి యుండెనేమో పిలుపుము.

సేవ—(బిగ్గఱగా) సుమతీ! సుమతీ! (పిలుచుచున్నాఁడు)

సుమతీ—(ప్రవేశించును)

కన—(సుమతింజూచి) సుమతి నీవేనా?

సుమ—చిత్తము.

కన—నీయభియోగమేమిటి?

సుమ—దేవా? చారుమతియను నామంబున నొప్పు నొక కాంతనాకుమారు నరయుచు నాగృహంబున నుండెను. దిక్కులేనిద గుటచే నేనామెను బోషించుచుంటిని. ఏమి దుర్బుద్ధిఁబుట్టెనోగాని పసి కూనయగు నాకుమారున కామె విషం బిడినది. భగవత్కృపచే నాత డు బ్రదికినాఁడు. దేవా! ఇట్టి యకార్యం బాచరించినయామెను విచా రించి న్యాయ మరచి శిక్షింపకపోయినచో కాంతలందిట్టి యకార్యము లుపక్రమించును.

కన—(సేవకునిఁజూచి) సేవకా! చారుమతినిఁబిలువుము.

సేవ—చారుమతి! చారుమతి—(అని గట్టిగాఁ బిలచును)

చారు—(ప్రవేశించి నిలచుండును)

కన—(చారుమతిఁజూచి తనలో) ఏమిది! వింతగానున్నది?

తే. గీ. అతివ నీమెనుగన్నంత, నమ్మగన్నఁ
చందమునఁ దోచుచుండెను స్వాంతమునకు

నగునుకాబోలు మాయమ్మ—(ఆలోచించి)
♦ యైనయెడల
నిట్టి కార్యంబు సేయునే ♦ యెన్నఁడైన.

ఇది వట్టిభ్రమ. (ఆలోచించి) పేరుగూడచారుమతియె. హృదయమా తొందరపడకుము. (చారుమతింజూచి) నీ పేరేమి? నీవెవ్వరవు?

చారు—(తనలో) ఏమిది! ఈ నృపాలుని కంఠస్వరంబునురూపంబును జూడ నాతనయుఁడు జ్ఞాపకమునకు వచ్చుచున్నాఁడు. (యోజించి) నేనెంత వెఱ్ఱిదానైతిని. నాకుమారుండు బ్రతికియుండునా? బ్రదికియుండినను సమస్తసంపదలును విడిచిన యాతఁ డీ పదవి నెట్లధిష్ఠించును. మనుజుని బోలు మనుజులుండరా? (ప్రకాశముగా) రాజేంద్రా! నేనెవ్వతెనైన నేమి? ప్రస్తుతమిట్లుంటిని. నా పేరు చారుమతి.

కన—నీపై నీసుమతి తనకుమారునకు విషము పెట్టితివని యభియోగము దెచ్చినాఁడు. ఇందులకుగూర్చి నీవే ప్రత్యుత్తరంబిచ్చెదవు?

చారు—రాజా! చెప్పుటకేమున్నది. దిక్కులేనిదాననైననన్నీ సుమతి కన్నకూతురు చందంబున రక్షింపుచున్నాఁడు. ఈ సుమతికుమారుని నే నెప్పుడును జంకదింపకుండ నాడింపుచుంటిని. ఇట్లుండ నొక్కదినంబునఁ గుమారుని నెత్తికొని సుమతి రెండవభార్యయగు సుందరిగృహంబునకుఁ బోయితిని. ఆకమలయు గుమారుని నెత్తికొని, లాలింపుచు లోపలికింగొనిపోయియతనికి కదళీఫలమొకటియొసఁగినది. ఆకదళీఫలంబు గుమారుఁడు భుజించిన నొకగడియకుఁ గన్నులు మూసినాఁడు. ఇంతకుతప్ప నేనేమియు నెఱుంగను. ఇందలి సత్యాసత్యంబులనరసి దోషురాలనని నీకుఁ దోచెనేని శిక్షింపుము. వేయేల?

తే. గీ. తనయునకు విషమునిడితి ♦ ననెడువాని
నెత్తిపై నెక్కి నే యెక్కి ♦ నేనుబ్రదుకఁ

జాల; నీదుఃఖప్రమున శీ ♦ ర్ఘంబు జెందిశి
పుణ్యమును గట్టుకొమ్మింక ♦ భూపవర్య.

సునం—సాధ్వీమణీ! మారాజంతటి నిర్దయుండు కాఁడు. న్యాయాన్యాయవిచారణపటిష్ఠుఁడు.

కన—(మంత్రింజూచి) సచివా! వింటివా! ఈమెమాటలు కానిమ్ము. (సేవకునిజూచి) సేవకా! సుమతి పెద్దభార్యయగుకమలను బిలువుము.

సేవ—కమలా! కమలా! (పిలచుచున్నాఁడు.)

కమల—(కుమారునిసహితంబుగాఁ బ్రవేశించుచు)

కన—(కమలను జూచి) ఈగుమారునకేనా చారుమతి విషమిడినదని దోషారోపణము చేయఁబడినది.

కమ—అవును.

కన—నీసవతి పేరేమి?

కమ—సుందరి.

కన—సేవకా! సుందరిని బిలువుము.

సేవ—సుందరి? సుందరి?

సుందరి—(ప్రవేశించి తనలో) అక్కటా! రచ్చకెక్కవలసి వచ్చెనుగదా! తుదకియ్యది యెట్లుగాఁ బరిణమించునోకదా.

కన—(కమలనుజూచి) కమలా! నేనడుగు ప్రశ్నంబులకు సరియైన ప్రత్యుత్తరంబు లిమ్ము. ఈసుందరియు నీవును సఖ్యముతోడనే వర్తింపుచుందురా? లేదా?

కమ—రాజేంద్రా! సవతులలో నొకరిపై నొకరి కీర్ష్యయుండుట సహజమని నీకుఁ దెలియకయుండునా?

కన—ఆమె యింటికి నీవును నీవామె యింటికిని బోవుట యెప్పుడైననున్నదా?

కమ—లేదు.

కన—(సుందరినిఁ జూచి) సుందరీ! ఇయ్యది నిజమేనా?

సుంద—సత్యమే.

కన—కమలా! తెలుచు సుమతి యెవ్వరిగృహంబునను౦డును?

కమ—సుందరి గృహంబుననే.

కన—నీకుమారుం డెప్పుడైనను సుందరిగృహంబున కరుగు వాఁడుక కలదా?

కమ—ఎన్నఁడును లేదు.

కన—(చారుమతిం జూచి) చారుమతీ! నినొక దినంబున గు మారుని సుందరి మందిరంబునకుఁ గొనిపోయితినంటివే. ఏకారణము పైఁ గొనిపోయితివి?

చారు—ఎత్తుకొని యాడింపుచుండ గృహద్వారంబున సుందరి నిలచుండి వన్నురమ్మని పిలచినది.

కన—(సుందరినిఁ జూచి) సుందరీ! చారుమతి పలికినమాట సత్యమేనా?

సుంద—నిజమే.

కన—నీవీకుమారుని లోనికింగొనిపోయి కదళీఫల మిచ్చితివా?

సుంద—నే నీయలేదు.

కన—చారుమతీ! ఇంతకు పూర్వము బాలునకీమె కదళీఫల మిచ్చెనని చెప్పితివే.

చారు—అవును. వచ్చియురాని మాటలతో నీబాలుఁడు నాతోఁ చెప్పినాఁడు.

కన—(బాలునిఁజూచి) బాలకా ఇటురమ్ము.

ఆనందుఁడు—(రాజును సమీపించుచున్నాఁడు)

కన—(చారుమతిం జూచి) చారుమతీ! నీవీకుమారునిఁ బిలువుము.

చారు—ఆనందా! ఇటురమ్ము.

కన—సుందరీ! నీవు పిలువుము.

సుంద—కుమారా! ఎత్తుకొందును రమ్ము.

ఆనం—పో. నేనురాను. నువ్వు చేదుపండు పెత్తావు. మొన్న పెత్తావు.

కన—ఇఁకఁ జాలును. ఈయభియోగ మింక విచారింప నవసర ములేదు. సత్యము బాలునివలననే వెల్లడియైనది. నాటిదినంబున విష పూరితంబగు కదళీఫలంబు సవతియందుండు నీర్ష్యచే నీసుందరి కుమా రునకొసంగిన సంగతియే నిశ్చయము. (సుందరినిఁ జూచి) సుందరీ! ఇందు నేరస్థురాలవు నీవని మాకు సంపూర్తిగఁ దోచినది. కాదని నీ వింక నెన్నిచెప్ప దలంచుకొన్నను నమ్మము. కుమారుఁడు జీవించియుం డిన కారణమున నీకు శిక్ష తగ్గినది. మూఁడు సంవత్సరములు నీవు కారా గృహంబున నుండవలయును.

సుంద—కష్టము. కష్టము.

సుమ—(సుందరినిఁ జూచి) ఓసీ! దురాత్మురాలా! తలగడ క్రింద తాచువలె నీవు నాకు దాపరించితివి! ఇట్టిదానవని నేనెన్నడును తలపోయలేదు. నివేకుమారునకు విషమిచ్చి సాధ్వియగు నీమెపై య కారణనిందమోపితివి. భార్యయుండగా నొండుభార్యనుగైకొన్న నాకు దగినబుద్ధి వచ్చునట్లు జేసితివి.

కన—(సేవకుని జూచి) సేవకా! ఈసుందరి నిచ్చటనుంచి తీసి కొనిపొమ్ము.

సేవ—వ్రాసితఫలమున కెవ్వరేమి సేయుదురు. రమ్ము.

(సుందరినిఁ దీసికొనిపోవుచున్నాఁడు)

సుమ—(చారుమతిం జూచి) తల్లీ! చారుమతీ!

తే. గీ. నాపతిన్ యీరీతి నా ♦ నర్చనంచు
దలపజాలక ఋట్టి నిం ♦ దాభరంబు
నీపయిం బెట్టినాడ మ ♦ న్నించినన్ను
రమ్ము నాగృహంబునకును ♦ రమ్యకృపను.

చారు—అయ్యా! ఇందు నీవు చేసిన దేమున్నది?

కన—(తనలో)

తే. గీ. అచ్చుగుద్దినట్లుగాఁడె మా ♦ యమ్మమొగము
నిమె మొగ మొక్కటీరుగా ♦ (ఆలోచించి) నీమెనాదు
తల్లి; సంశయింపఁగనేల ♦ ధాత్రియందు
సంచరించుటం జేసి శు ♦ ష్కించియుండె.

(ప్రకాశముగా) సాధ్వీమణీ! నిన్నుఁజూచిన నాడెందంబున మిగుల సం దియంబగుచున్నది. కావున నీనిజమైన యుదంతం బెట్టిదో వచియించి నాకు సంతసము నింపుము.

చారు—(తనలో) ఏమోగాని యీతనిఁజూచిన నాకుమారుడని తోఁచుచున్నది.

మ. ఇతఁడే పుత్రుఁడు నాకు సందియము లేదింతేనియున్ నాదు దు
ర్మతి, క్రూరుండల దుష్టబుద్ధి వధియిం ♦ పంబంపఁగానేల్లో యీ
యతినైపుణ్యముజూపి తప్పుకొనినాఁ ♦ డంచున్ ముదంబార నా
మతినూహించెద; (ఇంచుక యూరకుండి) యుల్లైయతాను; సుత
యే ♦ మార్గంబునంబోయెనో.

(17) పాట. సురటరాగము - ఏకతాళము.

ప॥ యేమని వచియింతున్ నీతోడను తండ్రీ.

ఆ॥ ప॥ నామహా యాశదలిట్టేవి యని నెట్లు వాపోవుదు॥ యే॥
ఈమహీంచక్రిమేలు రాజచంద్ర భార్యను నానోముఫలమువ
లన యిటులనాకర్మము కాలిపోయె॥ యే॥

(ప్రకాశముగా) నాయనా! నాయుదంతం బేమని దెల్పుదును. నాకథ యంతయుఁ గప్పలోక గ్రంథముగా వ్రాయవచ్చును. నాదీనచరిత్ర మే మని తెలుపుదును.

తే. గీ. మఱదిచేతను భర్త చం ♦ పంగఁబడియె
బిడ్డలేదారినో వారు ♦ వెడలినారు
బహుళదుఃఖంబుఁ బొందుచుఁ ♦ బఱగుచుండి
బ్రదికియుంటిని జీవచ్ఛ ♦ వంబనగుచు.

కన—(తొందరగా సింహాసనము దిగివచ్చి చారుమతిం జూచి) అమ్మా! అమ్మా.

చారు—కుమారా! కనకవర్మా! (కౌఁగలించుకొని యిరువురు ను మూర్ఛబొందుచున్నారు)

సునం—(తనలో) ఏమి! వింత!

కన—(మూర్ఛదెలిసి లేచి)

సీ. మఱదియొనర్చు దు ♦ ర్మార్గకృత్యమునకు
నతిభయంబంది యెం ♦ దరిగితమ్మ
కన్నబిడ్డలఁబాసి ♦ యెన్నెన్నికష్టంబు
లొందుచు నెచ్చోట ♦ నుంటివమ్మ
సుకుమారివగు నీవు ♦ సుమతియింటను నెట్లు
దలఁదాచుకొంచును ♦ నలరితమ్మ
పతిఁబాసినట్టి దు ♦ ర్భరశోకమును మ్రింగి
ధైర్యమేరీతినిఁ ♦ దాల్చితమ్మ

తే. గీ. తల్లినీకథనొక్కింత ♦ దాచకుండ
బాహిటంబుగ వినివింపు ♦ నాకునిపుడు
నేను గనకసేనుఁడతల్లి ♦ నిక్కముగను
మ్రొక్కువాడను మఱియింత ♦ మ్రొక్కువాఁడ.

తే. గీ. అతిదరిద్రమంపున మున్గి ♦ నట్టినరుఁడు
మార్గమునదవ్యమును గన్న ♦ మాడ్కి నర్థ
రాత్రిసమయంబునందు న ♦ రణ్యమందుఁ
జనెటిపాంథుండుదీపంబుఁ ♦ గనినకరణి
నాదుడెందము మిగులయా ♦ నందమందె.

చారు—వత్సా! కనకసేనా! బ్రదికియుంటివా తండ్రి! ఈ నిర్భాగ్యురాలికెంతటి యదృష్టముపట్టినది!

తే. గీ. తనయ! నీముద్దుచెల్లెలు ♦ తారయేది!

కన—(తనలో) అక్కటా! ఏమనిచెప్పుదును. (ప్రకాశముగా) అమ్మా! అరణ్యంబున మేమిరువురమును విధివశంబున వేరువేరుత్రోవలం బట్టితిమి.

చారు—

మా మె యేదారిబోయెనో ♦ యరసనావె
యెన్నికడఁగ నిల్లెఁగుఁచునో ♦ యెవ్వరెఱుఁగు
బ్రదికియున్నదో లేదోకో ♦ మదినిఁదలఁప.

కన—తల్లీ! తారంగూర్చి, నీవు చింతింపకుము ఆమెబ్రదికియున్నదని నేనువినియుంటిని. సత్వరముగనే యామె జాడల నారసి తోడ్కొని వచ్చెద.

సుమ—(కనసేనునిం జూచి)

మ. ధరణీపాలక; నీరుతల్లియని చి ♦ త్తంబున భావింప కా
కరణిఁ మత్సుతురక్షణంబునకు నై ♦ కాంక్షించితో డ్తెచ్చి; యా

పరిచర్యఁ నియమించి నాడనతిపా ♦ పాత్ముఁడగాశిమ్యుఁడఁ
సురితంబుఁ గృపఁగావవే యిపుడు ని ♦ న్నుఁ వేడెదఁ భూవరా.

మఱియు రెండవభార్య పలుకులవిని నిష్కారణాభియోగంబీ మెపై దెచ్చితిని. మన్నింపుము.

కమ—(చారుమతింజూచి) అమ్మా! చారుమతీ! ఎఱుఁగక నీయెడల మేమొనర్చిన యపరాధంబుల క్షమింపఁగోరెదము.

చారు—పూజ్యులగు సోదరపతులారా! ఈయభియోగంబు కారణాంతరములచే నచ్చినది. మీరు నాకిడినశ్రీమ యేమున్నది? మీరు నాకొర్చిన మహోపకారణమునకు జన్మజన్మముల కయినను మీఋణము నేనుదీర్పఁజాలను.

(తెరలో గలకలము.)

కన—(సేవకునిజూచి) సేవకా! ద్వారముకడ నాకలకల మేమో చూచిరమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి వెంటనేప్రవేశించి) రాజేంద్రా! పాండ్యదేశపు పౌరులట. దేవరదర్శనార్థమై వచ్చినారు.

కన—లోపలికి రానిమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి మరల పౌరులఁ ప్రవేశము.(

మొదటిపౌరుఁడు—(రెండవ వానింజూచి) ఇదుగో మన చిత్రసేనుని కుమారుఁడు. కనకవర్మ (రాజుంజూచి) రాజా! మమ్ములను, రాష్ట్రమునువదలి యిచ్చటనుంటివా? శ్రమపడి నీజాడదీసి యిట్లువచ్చినాము. దుష్టబుద్ధిపరిపాలనంబు మిగుల క్రూరంబుగా నున్నది. రాజ్యంబు విడిచిజనులు పోవుచున్నారు. నీవు కడురయంబునవచ్చి యాదుర్మార్గుని నుక్కడగించి, మమ్మును రాష్ట్రంబును బాలింపుము.

కన—పౌరులారా! మీరుపొండు. నేను రెండుమూడు దినం

బులలోనే యచ్చటి కరుదెంచి కార్యముచక్క బెట్టెదను. నారాక బురంబున నెవ్వరికినిఁ దెలియనీయక యుండుడు.

పౌరులు—చిత్తము. (నిష్క్రమింతురు.)

కన—(మంత్రిం జూచి) మంత్రీ! వింటివిగదా. ఇంక మనమా ప్రయత్నంబున నుండవలయును. (సుమతింజూచి) సుమతీ! నీవుమాత ల్లికొనర్చిన మహోపకారంబు మఱువజాలను. నాగృహంబునమీరు కొన్నాళ్ళుండవలయునని నాకోరిక.

సుమ—రాజేంద్రా! నీమాటకెదురాడ జాలము. నీవాదుష్ట బుద్ధిని దండించి నిరాజ్యమునకు బట్టాభిషిక్తుడ వగు సమయంబున మేము తప్పకయరుదెంచెదము.


కన—ఇందులకు మీరు తప్పవలదు.

సుమ—ఇంక మాకనుజ్ఞనీయుఁడు. (సుమతి, కమల-ఆనందుడు నిష్క్రమింతురు.)

కమ—(చారుమతింజూచి) అమ్మా! రమ్ము. భోజనమునకునీకు బొద్దెక్కుచున్నది.

(అందఱును నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.





సంగీతకనకతార.

పంచమాంకము.

రంగము:—పాండ్యదేశము.

[దుష్టబుద్ధి—విశారదుఁడు ప్రవేశము.]

దుష్ట—మంత్రీ! విశారదా! మాయన్నభార్య యగు చారుమతి యప్పుడుగంగలో బడుటకు బోయినది. పల్లెవాఁడొక స్త్రీ నదిలో బడఁగాఁ దీసెనని నాఁడు వినియుంటిని. ఆసంగతి యేమయినఁ దెలిసినదా?

విశా—(తనలో) కూర్చియుండగు నీతఁ డింకను వారిపై చలము మాన లేదుకదా. వీఁడు దుష్టతనము మానుకాలమెప్పటికి వచ్చునోకదా! (ప్రకాశముగా) ఏమియుఁ దెలియలేదు.

దుష్ట—సచివా! కనకసేనుఁడును, దారయుఁగూడ నరణ్యంబునకు వధింపబడుటకుఁ బంపఁబడిరి. వారింగూర్చి నాకావంతయు సందియములేదు. కాని, చారుమతి నిశ్చయముగా జీవించియుండెనేని యామెను రావించితీరవలయును.

విశా—దేవరకింత యాగ్రహమేల? జరిగినదేదో జరిగిపోయినది. ఇంతచలముతగదు. (తనలో) ఈదురాత్ముండు కనకవర్మ మరణించెననియే తలంపుచున్నాఁడు. నిన్నదేకదా పౌరులు నాకడకు రహస్యముగా వచ్చి కనకవర్మనుఁజూచి వచ్చితిమనియు నాతడు సత్వరముగనే వచ్చి రాజ్యమంతయుఁ వశము జేసికొనుననియుఁ జెప్పిరి.

(తెరలో)

తే. గీ. అన్ననువధించి తద్భార్య ♦ నైననాదు
తల్లినింగూడగా నెంచి ♦ దయనువీడి

మమ్ములవధింపఁగా నర ♦ న్యామ్మనకును
బంపుదుష్టుఁడెచట నున్న ♦ వాఁడొ చెపుడ.

విశా—(తనలో) కనకవర్మయే కాఁబోలు వచ్చుచున్నాడు.

(తెరలో ధ్వని.)

దుష్ట—విశారదా! ఎక్కఁడనో రణదుందుభి వినవచ్చుచున్నది. అది యెయ్యదియో యొక్కింత యరయుము.

విశా—(నిష్క్రమించును.)

దుష్ట—(తనలో) ఇప్పుడు నాపైకి యుద్ధమునకు వచ్చువాఁరెవ రుందురు. (అటునిటుఁజూచి) సంగతి నరయుటకుఁ బోయిన విశారదుం డింకను రాలేదేమికారణమోగదా!

(ఖడ్గధరుఁడై కనకవర్మ ప్రవేశించును.)

(18) పాట. మోహనరాగము - ఆటతాళము.

ప॥ ఓరిదురాత్మా। ఓరీక్రూరా। యోరీపాపీ యోరీ దుష్టబుద్ధి దిగరా గద్దె.

అ॥ ప॥ క్రూరా నన్నుజంపఁగ। ఘోరాటవికిఁగ బంపఁగ బుచ్చితివని యా నీకేముచ్చట॥ ఓరీ॥

కన—(దుష్టబుద్ధినిఁజూచి) ఓరీ! దురాత్మా! దుష్టబుద్ధీ!

తే. గీ. కనకవర్మను నేన్సుఁగఁ ♦ గాననమునఁ
జంపఁబంపవె తారతో ♦ జావలేదు
దైవకృపచేత జీవించి ♦ ధరణియందు
నిన్నుఁగూల్పవచ్చితి నేడు ♦ నీచహృదయ.

పసివాండ్రమగుటచే నప్పుడట్లు చేయఁగలిగితివిగాని నేఁడెందుబోఁగల వు? ఏకగర్భజనింతుండగు నన్నును బలవంతంబునఁ జంపి, కన్న తల్లి సన్మానయగు తద్భార్యను హరింపఁదలచి, మమ్ము వధింప బంపిననిన్ను

రణంబున ఖండించి శరీరంబు నింతింతలుగాఁ జేసి పక్షులకు వైచినను పాపము లేదు.

దుష్ట—(తనలో) ఈతనిని నాదు కింకరు లరణ్యంబున వధింప లేదు కాబోలు. గుఱ్ఱివచ్చి పిల్లను వెక్కిరించినదనునట్లు వీడెంతలో నెంతవాఁడైనాఁడు. కానిమ్ము. (ప్రకాశముగా) ఓరీ! నీవన్నకుమారుఁ డవయిన నగుదువుగాక (ప్రకాశముగా.)

ఉ. ఎందుల కేగుదెంచితిటు ♦ వేటికి బ్రతుకు కాఁడుకూతలో
మందమతీ! నాకింతయును ♦ మానసమందున భీతి లేక నా
డెందముకో చావకుండఁగను ♦ నెట్టులొ బోతివిగాని నేడునీ
మందఁగఁ జేయువాఁడనను ♦ మానముబూనక ; యోరిడింభకా.

కన—ఓరీ! తులువా! ఈ కనకసేనుండు పూర్వపు గనకసేనుండని భావింపకుము.

మ. అసిచేబూనితి నిల్వుమీయెదుట ను ♦ ద్యత్శౌర్యమేపారఁగా
మసిగాఁజేతు శరాగ్ని వైచినినుదు ♦ ర్మార్గంబునం దండ్రినీ
వెసఁజంపంగ సహించినానపుడు దో ♦ ర్వీర్యంబు లేకుంట నా
కసిదీర్తుఁ బ్రజ లెల్లజూడఁగఁగృత ♦ ఘ్నా సత్కుల ధ్వంసకా.

(కత్తిద్రిప్పుచున్నాఁడు.)

దుష్ట—నీవ్రగల్భవాక్యంబులఁ గట్టిపెట్టుము. (ప్రక్కకుదిరిగి చూచి) ఓరీ! సేవకా!

కన—ఓరీ! నీకింకను సేవకులు బలుకుదురా! ఇంక నీమాట వినువారిచ్చట నెవ్వరును లేరు. ఇంక నీశిరంబు నా కరాసి కెఱగా నిచ్చుటకు సిద్ధముగా నుండుము.

దుష్ట—ఏమిరా! నీకండకావరము. ఇదిగో! నీపొంగడగించెద ను. రమ్ము—

(ఇరువురును యుద్ధమునకు మొనయుచున్నారు.)

కన—(దుష్టబుద్ధినిఁ బట్టుకొని) తులువా! ఇప్పుడునీవు నాచేతితో సంపూర్ణముగాఁ జిక్కితివి.

తే. గీ. పాపమంచును దలపక ♦ భావమునను
మాకు నెగ్గులుసల్పుదు ♦ ర్మార్గసిన్ను
కరుణఁజూనక యొక్కింత ♦ కలుషచరిత!
కఱకుగత్తినిఁ గంఠంబు ♦ నఱుకుచుంటి.

(నఱుకఁబోవును.)

చారుమతి—(తొందరగాఁ బ్రవేశించి.)

తరల.

వలనుపని వధింప; సత్కృప ♦ భావమందునఁ బూనుమా
తులవబుద్ధిని బూనియెగ్గులు ♦ దుష్టుఁడై యొనరించినన్
దలపఁగా బినతండ్రి యౌటలు ♦ తప్పులన్ క్షమియింపుచున్
విడువుమీతని పుణ్యమబ్బెడు ♦ విజ్ఞులెల్లరు మెచ్చఁగాన్.

వత్సా! అన్నగారినిఁ జంపిన నీతనిం గూర్చి జను లెన్నివిధంబులఁ జెప్పుకొనుచున్నారు.

కన—(చారుమతింజూచి) అమ్మా!

తం. జనకునిగూర్చి యర్థనిశి ♦ సాహసమేర్పడ నిన్నుఁ బట్టఁగా
మనమున నెంచి మమ్ములను ♦ మారణ సేయగ నెంచినట్టి దు
ర్జనుడు ధరాస్థలంబునను ♦ జావఁగఁజూడవ దేమిచిత్రమో
జనని; యఘుం బెయైన నగు ♦ జంపక వీడను దుష్టబుద్ధినిన్.

చారు—తండ్రీ! నామాట వినుము. పినతండ్రిని వధించినాఁడను దుర్యశమాచంద్రతారకముగా నుండును.

(జయసేనుఁడు తార ప్రవేశింతురు.)

తార—(తొందరగాఁ బ్రవేశించి) హా! సోదరా! ఎన్నాళ్లకు

జూడఁగల్గితిని. (తల్లినిఁజూచి) తల్లీ! నన్నొకసారిఁ గౌఁగలించు కొనుము.

కన—(తారంజూచి.)

తే. గీ. నీరములను దెచ్చుటకున్న ♦ నేనుబోయి
వచ్చు సరికీవచట గాన ♦ వైతి;వకట
భూరిదుఃఖాబ్ధిలోపల ♦ మునిగి నాఁడ
జెల్లెలా బ్రతికితే మమ్మునీ ♦ క్షింపభువిని.

అమ్మా! ఇప్పుడుమనకు సంపూర్ణ సంతోషము గలిగినది.

చారు—కుమారీ! తారా! నీవెన్ని యిక్కట్ల పాలుబడితి వోకదా.

జయ—(కనకవర్మంజూచి) కనకవర్మా! నీజాడల నరసి యరసి నీవిట్లరు దెంచుట యాలించి యామెం దోడ్కొని వచ్చితిని. మిమ్ములనందఱిఁ జూడగలిగినందులకు నాకు గల్గుచున్న యానందము నకు మేరలేక యున్నది. నీయగ్రజునియొద్దకు నిన్ను దోడ్కొని పోవు దునని యామెతో జేసిన ప్రతిజ్ఞ జెల్లించుకొంటిని.

తార—అన్నయ్యా! ఈతడునాకుఁ బ్రాణదాన మొసంగిన మహానుభావుండు. అరణ్యంబున కిరాతులచేఁ జంపబడనున్న నన్ను రక్షించి, తనగృహంబునకు దోడ్కొనిపోయి కన్నబిడ్డ చందంబున నర సిన పుణ్యశీలుండు కల్యాణపురాధీశ్వరుండగు జయసేనుఁడు.

కన—(జయసేనునింజూచి) రాజేంద్రా! నమస్కారములు. నీనిర్హేతుక కృప మిగుల వినుతింపఁ దగియున్నది.

(విశారదుఁడు ప్రవేశించును.

కన—(విశారదునిఁజూచి) మంత్రి విశారదా! చిరకాలంబు నకు నిన్ను జూడగంటిని.

జయ—విశారదా ! గనక సేరుని రాకయు రేపటి దినం బీతని పట్టాభిషేక మహోత్సవంబును బురంబునఁ జాటఁ బంపుము.

విశా—మంచిది.

కన—(దుష్టబుద్ధినిఁజూచి) దుష్టబుద్ధీ !

తే. గీ. అమ్మవాక్యంబులాలించి ♦ యాత్మయందు
భవ్యకృపఁదాల్చి నిన్నును ♦ వదలుచుంటి
యపయశంబాదగావలె ♦ నంచుఁదలచి
యింక నైనను సద్బుద్ధి ♦ నెసగుమయ్య.

నీజీవనోపాధికిఁ దగిన ద్రవ్యంబు నే నొసంగెదను. నీవు నారాజ్యంబున నుండ నర్హుడవుకావు. కావున నీవు నారాజ్యంబు విడిచి నేఁడే పోవలయును. దెలిసినదా. (చారుమతింజూచి) అమ్మా ! చెల్లెలు ప్రాణంబులను రక్షించి పెంచిన యీ మహానుభావుని మనము గౌరవింపవలయును. (జయసేనునింజూచి) ప్రాణబంధూ ! జయసేనా ! రమ్ము.

చారుమతి—కనకవర్మ-జయసేనుఁడు-విశారదుఁడు నిష్క్రమింతురు.)

(19) పాట. హిం॥ తోడిరాగము - ఏకతాళము.

ప॥ యింతటిదుర్గతి నాకుఘటించునంచు యించుక నెంచనైతిఁ.

అ॥ ప॥ సుంతయు హృదయమునందు శాంతము లేక యనేకదురితకృత్యముల్ । అంతములేని గర్వముతోఁ డర్గ సల్పితినయ్యో । యింతకాలమునకీ । కనకవర్మ నాగర్వము సర్వము ఖర్వము జేసెను॥ యింత॥

దుష్ట—(తనలో) ఆహా ! కాలమెంతలో మారిపోయినది. అగ్రజునిజంపి రాజ్యంబంతయు వశంబు జేసికొంటినని గర్వించితిని. అట్టినాగర్వమడగినది. అవును. నాయట్టి పాపాత్ముండిట్టి స్థితిని బొందవలసినదే. అగ్రజుని వధించి యాతని భార్యను బట్టదలంచిన దుర్మతినైన నాకు దత్పాపఫలంబనుభవింపకతీరునా? ఈ కనకవర్మ నన్నుఁ బురంబు

విడిచి నేడే పోమ్మనినాఁడు, కానిమ్ము-విధివ్రాత నెవ్వఁడు దప్పింపఁ గలఁడు.

(నిష్క్రమించును.)

రంగము:— పట్టాభిషేకము.

(కనకసేనుఁడు——తార——చారుమతి, జయసేనుఁడు, విశారదుఁడు మొదలగువారు ప్రవేశము)

కన—(చారుమతింజూచి) అమ్మా! దురాత్ముండగు దుష్టబుద్ధి మూలమున మన మెన్ని యిక్కట్లపాలయినను మరల మన రాష్ట్రంబునకు మనము జేరుకొంటిమి! మాతండ్రిగారు రాజ్యసింహాసనము నేనధిష్ఠింపఁగలిగితిని.

జయ—కనకవర్మా! ఇది మాతల్లిగారి కడుపు చలువయని తలంపవలయును.

(పౌరులందరును ప్రవేశము)

పౌరు—మహాప్రభూ! మాకన్నులకిప్పు డానందముగలిగినది. మిమ్ములను తరిమివేసి యాదుష్టబుద్ధి మమ్ముబెట్టిన యిడుమలు చెప్పనలవికాదు. నాయన! నీ వాచంద్రతారకముగా మీతండ్రిగారి పాలనంబువలెనే ధరణిఁ బాలించెదవుగాక.

కన—పౌరులారా! మీరురహస్యముగ నాకడకు వచ్చి దుష్టబుద్ధికృత్యంబులను జెప్పినప్పుడునే నరుదెంచెదనని చెప్పియుంటిని. అట్లొనర్చితిని గదా. ఇంకనేమి కావలయును?

జయ—పౌరులకు నీపరిపాలనంబు చల్లగా నుండుటయేకదా కావలసినది! ఇంకనేమికాలెను? అయిన నిట్లగుంగాక.

తే॥ గీ॥ ధరణిసస్యసమృద్ధియై ♦ తనరుగాక
పార్థివులుపరాంగనలకై ♦ పరితపింప

కుం డెదరుఁగాక ! కాంతలీ ♦ యుర్వియందు
సుగుణభూషణులౌచును ♦ నెగడఁగాఁగ.

(20) పాట. హారతిపాట.


ప॥ హారతిదేగనుగొనుమా అంబా॥ పార్వతీసత్కృపణా॥

అ॥ ప॥ హారతిదే జయహారతి సమ్మతితోగొని దయతో మమ్ముల
బ్రోవుము॥ హార॥

పరమపావనచరిత హిమవంత । దుహితాదురిత । రహిత ।
మునిజన వినుతా॥ హార॥

నిరతము నెరనమ్మితిమమ్మా । అమ్మల । గన్న యమ్మా మమ్మేలు
హార॥

పంచమాంకము సంపూర్ణము.



ఆంధ్రాబుక్కుడిపో, రాజమండ్రి



వైద్యగ్రంథములు.

వైద్యశతశ్లోకి టీ. తా.	0	6
అనుపానమంజరి డిటో	0	8
లోలంబరాజీయము ,,	0	8
శార్ఙ్గధరసంహిత	3	0
సుశ్రుతశారీరము	2	8
నేత్రదర్పణము	0	8
ధన్వంతరీవిజయము	0	8
వ్రణచికిత్స	0	8
దంతశోధిని	0	6
ఆంగ్లేయవైద్యచింతామణి	4	0
ఆంగ్లేయౌషధగుణదీపిక	3	0
ధన్వంతరీనిఘంటువు	2	8
బసవరాజీయము	7	0
చికిత్సారత్నము	1	4
వైద్యామృతం	1	4
శ్రీవైద్యచింతామణి 2 సంపుటములుగలది క్రొత్తకూర్పు	10	0
వసిష్ఠప్రోక్తము	1	8
వ్యాసప్రోక్తము	1	8
సర్వౌషధగుణకల్పము	2	8
నాడీపరిజ్ఞానము	0	6
పానీయకల్పవల్లి	0	4
కలరా	0	8
చలిజ్వరము	0	8
అంటువ్యాధులు	1	0
చంటిబిడ్డ	1	0
రసప్రదీపిక టీ తా.	0	12
భేషజకల్పము	0	6
శతలేహ్యపాకప్రకాశిక	0	9
యూనానీవైద్యామృతం	0	12

వైద్యగ్రంథములు.

ధన్వంతరీవైద్యచికిత్సాసారం	0	12
ఆయుర్వేదసారసంగ్రహం	0	8
స్వరశాస్త్రము	1	4
బృహద్వైద్యరత్నాకరము	2	8
చక్రదత్త తాత్పర్యంసహా	3	12
చికిత్సాసారము	2	8
వైద్యప్రస్తారము	0	6
ఆయుర్వేదౌషధయోగము	1	0
మాధవనిధానము	3	0
రసేంద్రచింతామణి	2	8
వాజీకరకల్పద్రుమము	1	8
మానవధర్మచంద్రిక	2	0
షడ్రసనిఘంటువు	0	8
సుఖరోగచికిత్సారత్నాకరం	0	8

ఆనందాప్రెస్సువారి పుస్తకములు.

మనుచరిత్ర	2	0
సీతారామాంజనేయం	3	4
రాఘవపాండవీయం	2	0
సప్తమస్కంధము మూలం	0	8
డిటో టీ. తా.	1	8
వసుచరిత్ర	4	0
అమరము మూలము	0	8
సుందరకాండ మూలం	1	0
రుక్మిణీకల్యాణము	0	12
గజేంద్రమోక్షము	0	12
నీతిచంద్రిక	0	8
ఆంధ్రనిఘంటుత్రయము	0	14
డిటో క్యాలికో	1	2

వలయువారిట్లు వ్రాయుడు:— మాదేటి సన్యాసయ్య,
ఆంధ్రాబుక్కుడిపో, రాజమండ్రి.